# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ మంగళవారం, 10 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 126 పేజీలు 10 వెల : 6/-


## తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ తల్లి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యమ స్ఫూర్తితో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లిగా మార్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఈ దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీరు పెడుతోందన్నారు. కోట్లాది మంది బిడ్డల్లో స్ఫూర్తిని నింపిన తల్లి రూపాన్ని మార్చడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ వద్ద అరెస్టు చేసిన నేపథ్యంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ తల్లిని తిరస్కరిస్తున్నామన్నారు. విగ్రహ స్వరూపాన్ని మార్చి అవమానించిన సీఎం గన్‌పార్క్ వద్ద ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లలో ఎవరూ తెలంగాణ తల్లి విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అక్కసుతోనే తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చిందని ఆరోపించారు. బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి మాయం చేయడం దురదృష్టకరమని కవిత పేర్కొన్నారు. ఎన్నికల హామీని అమలు చేయమని అడిగినందుకు ఆశా వర్కర్లను పోలీసులతో కొట్టించడం అమానుషమన్నారు. సోనియా జన్మదినం సందర్భంగా రేవంత్ సర్కారు తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చే బహుమతి ఇదేనా? ప్రజా పాలన అంటే ఇదేనా? అని కవిత ప్రశ్నించారు.

# చరిత్రలో నిలిచిపోయే రోజు..

**నమూనాను మార్చితే ఊరుకోం.. అవమానిస్తే చట్టపరంగా చర్యలు**

- ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా తెలంగాణ తల్లి
- జాతి అస్తిత్వానికి ప్రతీకగా విగ్రహ రూపకల్పన
- గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు
- రాష్ట్ర వేడుకగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం
- మండల స్థాయి వరకు 'డిసెంబరు 9' పండుగ
- ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహణకు ఆదేశాలు
- స్వరాష్ట్రం వచ్చింది ఓ వ్యక్తి, ఓ కుటుంబం, ఓ పార్టీ కోసం కాదు
- సోనియాగాంధీ వల్లే రాష్ట్రం ఏర్పాటు
- అసెంబ్లీ, విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"మన అమ్మ రూపమే.. తెలంగాణ తల్లి రూపం. జాతి గుర్తింపు, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలకు తల్లే ఆధారం. ఆమెను గౌరవిస్తేనే జాతి మనుగడ సాధ్యమవుతుంది" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో 20 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారంనాడాయన ఆవిష్కరించారు. అక్కడే భారీ బహిరంగ సభ నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో, మెడలో గుండుపూసలు, హారం, ముక్కుపుడక, బంగారు అంచుతో ఆకుపచ్చ చీర, కాళ్లకు కడియాలు, మెట్టెలతో, ఒక చేతిలో వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకుల్ని చేతబట్టి, మరో చేతితో ఆశీర్వదిస్తూ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్రమంత్రులు, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ ప్రాముఖ్యతను వివరించారు. ఆరోజే యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆరోజే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి అప్పటి హెూం మంత్రి చిదంబరం లోక్‌సభలో తొలిసారిగా ప్రకటన చేశారని గుర్తుచేశారు. అదే రోజు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినమనీ, ఆమె స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన దేవత అని కొనియాడారు. గత పాలకుల పాలనలో అధికారిక రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పుడు రూపొందించిన విగ్రహం కొందరికి నచ్చలేదనీ, కేవలం ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒకపార్టీ కోసం తెలంగాణ రాలేదన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్‌లో విగ్రహ రూపురేఖల్ని ఏమాత్రం మార్చడానికి వీలులేకుండా చట్టపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని స్పష్టం చేశారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై ఏటా డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ అధికారిక రాష్ట్ర ఉత్సవాలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందనీ, కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి తెస్తామనీ, సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, అసమానతల నుంచి అభివృద్ధివైపునకు రాష్ట్రాన్ని నడిపిస్తున్నామని స్పష్టంచేశారు. గత పాలకుల పదేండ్ల పాలనలో తెలంగాణ తల్లి వివక్షకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో కవులు, కళాకారులు వెన్నుదన్నుగా నిలిచి, ఆట పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ, సర్వస్వం ధారపోశారని గుర్తుచేసుకున్నారు. వారిని గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తొమ్మిది మంది తెలంగాణ కవులు, కళాకారులకు అధికారికంగా తామ్ర పత్రాలు ఇచ్చి, తరతరాలకు వారి సేవలు స్ఫూర్తివంతంగా

మిగతా 10లో..

## ఢిల్లీలో కుస్తీ.. తెలంగాణలో దోస్తీ..

- అదానీతో రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందం
- ఈ ఒప్పందాలపై రాహుల్‌గాంధీ వైఖరి స్పష్టం చేయాలి : ఎమ్మెల్యే కేటీఆర్
- అదానీ- రేవంత్‌రెడ్డి టీ షర్ట్స్ ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిరసన, అరెస్ట్, తెలంగాణ భవన్‌కు తరలింపు
- గన్ పార్కులో అమరవీరులకు నివాళ్లర్పించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్‌రెడ్డి, అదానీ చీకటి ఒప్పందం చేసుకున్నారని, ఈ ఒప్పందంపై రాహుల్‌గాంధీ తన వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామనే భయంతోనే తమను అసెంబ్లీలోకి అనుమతించలేదన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోలు ముద్రించిన టీషర్టులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలోకి వెళ్తుండగా వారిని పోలీసులు అనుమతించలేదు. దాంతో బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ గేటు వద్ద నిరసన కొనసాగించారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళ్లర్పించారు. అదానీ, రేవంత్ బొమ్మ ఉన్న టీషర్టులతోనే లోపలికి వెళ్తామని తేల్చి చెప్పారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకొని, అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలు కేటీఆర్, టి.హరీశ్‌రావు, నేతలను అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీకి అనుచితమైన లబ్ధి చేకూర్చేలా అనేక కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ఇదే అదానీని ఢిల్లీలో కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందన్నారు. కాంగ్రెస్ ఢిల్లీలో అదానీతో కొట్లాడుతున్నట్టు నాటకాలు ఆడుతూ.. తెలంగాణలో

మిగతా 10లో..

## చట్టసభల్లో అదానీ ప్రకంపనలు

- ఢిల్లీ పార్లమెంట్ ప్రాంగణంలో మోడీ, అదానీ ఒకటేనంటూ చిత్రాన్ని ప్రదర్శించిన లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ:** అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్న డిమాండ్‌తో ప్రతిపక్ష కాంగ్రెస్ కొద్ది రోజులుగా ఆందోళన చేస్తోన్న సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం కూడా పార్లమెంట్ ఆవరణలో విపక్ష నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర దృశ్యం కనిపించింది. ప్రధాని మోడీ, పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ పాత్రధారులను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. ఈ ఆందోళన ల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూ ర్, సప్తగిరి శంకర్ ఉలక తమ ముఖాలకు మో డీ, అదానీ ఫొటోలున్న మాస్కులు ధరించి వచ్చా రు. వారిద్దరినీ ఫొటో తీస్తూ 'మీ ఇద్దరి మధ్య ఉ న్న బంధమేంటో చెప్పాలని' లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. దానికి ఆ పాత్రధారులు "ఏం చేసినా మేం కలిసే చేశాం.. మాది ఏళ్లనాటి బంధం " అని సమాధానమిచ్చా రు. మోడీ, అదానీ ఒక్కటేనని చెప్పే క్రమంలో విపక్ష పార్టీ ఇలా చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ తమ ఎక్స్‌ఖాతాలో షే ర్ చేసింది.ప్రస్తుతం ఇది వైరల్‌గా మారింది.

TIMES OF VARTHA (09-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/10/2024 6:34 AM Page 2



## ప్రజావాణికి 95 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సంవత్సరం పూర్తయిన సందర్భంగా సంవత్సరం విజయోత్సవ సభలను నిర్వహిస్తున్నారని, ఇచ్చిన హామీలను, ప్రజా సమస్యలను పరిష్కరించటంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఏమి తేడా లేదని ఆయన విమర్శించారు. అనేక సంవత్సరాలుగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం అర్హులైన పేదలు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ వారి కల నేటికి నెరవేరలేదని, ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్న ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది తప్ప అర్హులైన వారికి పెన్షన్లను మంజూరు చేయడం లేదని, రేషన్ కార్డుల కొరకు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న ప్రభుత్వం హామీలు ఇస్తున్నారు తప్ప వాయిదాల పైన వాయిదాలు వేస్తూ వాటిని అందజేయడం లేదని ఆరోపించారు. పట్టణంలో ఉంటున్న నిరుపేదలకు ఉపాధి అవకాశాలు లేక అత్యంత నిరుపేదలు దయనీయమైన జీవితాలు గడుపుతున్నారని, వారికి ఉపాధి హామీ పథకాన్ని అమలు జరపాలని, అదేవిధంగా గత ఆరు నెలల క్రితం అంగన్వాడి రంగంలో పనిచేసిన టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ ప్రకటించి వారికి ఇస్తామన్నా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను, పెన్షన్ను ఇవ్వకపోవడంతో వృద్ధాప్యంలో అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. వారికి ఇచ్చిన హామీని అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. వీటితో పాటు పెన్షన్ పెంచుతామని మహిళలకు నెలకు రెండున్నర వేల రూపాయలు చెల్లిస్తామని, ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ అవి ఏవి అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం సంబరాలతో సరిపెట్టుకోకుండా అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు నరసయ్య, రాములు, కృష్ణ, దినేష్, హైమావతి, సరోజ, పుష్పలత, భూలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిన వారు నిరాశ చెందకుండా భవిష్యత్తులో వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్రస్థాయి టోర్ని ముగింపులో ఆర్మూర్ ఎస్సై గోవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





క్రీడా పోటీలలో గెలుపు ఓటమి సహజమేనని, గెలుపొందిన వారు అంచలంచలుగా ఉన్నత స్థాయిలో రాణించడంతోపాటు ఓటమి చెందిన వారు నిరాశ పడకుండా భవిష్యత్తులో వచ్చే అవకాశాల కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని విజయం దిశగా కృషి చేయాలని ఆర్మూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవింద్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఆర్మూర్ లోని బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించిన 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలబాలికల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈ ముగింపు కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థిగా ఈ వేదికపై ముఖ్యఅతిథిగా రావడం పట్ల సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు. అదేవిధంగా గెలుపొందిన జట్టు సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఓటమి చెందిన క్రీడాకారులు నిరాశ చెందకుండా వచ్చే సంవత్సరం విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలు త్వరలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి జట్టు సభ్యులంతా ఉమ్మడి కృషి చేయాలన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఎంపికైన క్రీడాకారులను జనవరి 6 నుంచి 9 వరకు మహారాష్ట్ర లోని జల్గావ్ జిల్లాలో జరిగే జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టును శిక్షణ శిబిరం నిర్వహించి పంపనున్నామన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో రాష్ట్ర క్రీడలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో జాతీయ పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై గోవింద్ ను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు మోహన్ దాస్, టోర్నమెంట్ అబ్జర్వర్ శ్యాంసుందర్ శర్మ, శ్రీనివాస్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు ఎం. సుజాత, సిహెచ్ నవీన్, ఎస్సి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ షబానా బేగం, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ జైశీల, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు భూమేశ్వర్, రాజేందర్, విటల్, జిల్లా ఫిజికల్ డైరెక్టర్లు కే. సంగీతరావు, రాజ్ కుమార్, వీణ, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ లు మౌనిక, నరేష్, సీనియర్ క్రీడాకారులు, వివిధ జిల్లాల కోచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఇంజనీరింగ్ కళాశాలపై జిల్లా ప్రజా ప్రతినిధులు మాట్లాడాలి

### పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా లోని డిచ్పల్లి లో గల తెలంగాణ యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ఉన్న గాని పాలకులు పట్టించుకోవడంలేదని,ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారు గాని కానీ అధికారంలో వచ్చిన తర్వాత అమలు చేయడం లేదని, ఇంజనీరింగ్ విద్య కోసం విద్యార్థులు హైదరాబాదు వెళ్లి చదువుకోవలసి వస్తుందని లక్షల రూపాయలు అదనపు భారం విద్యార్థుల పైన భారం పడుతుందని, దూరం ఉండటం వలన పేద విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరం అవుతున్నారన్నారు. మన దగ్గర యూనివర్సిటీ ఉండి కూడా ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం అని, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే నాలుగు జిల్లాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని, జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో మాట్లాడి నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు అక్షయ్, నిఖిల్, బిందు, రాకేశ్, రాజేందర్, రవీందర్, బీమేశ్, కార్తీక్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు చెల్లించాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇటీవల పదవీకాలం ముగిసిన సర్పంచ్ లకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని బోధన్, సాలుర మండలాల సర్పంచ్ లు డిమాండ్ చేశారు. సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన సర్పంచ్ లను ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేయడం పట్ల మాజీ సర్పంచ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ లకు పదవీకాలం ముగిసే నాటికి 1300 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని అన్నారు. అప్పులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేశామని వాపోయారు. ఒక్కొక్క సర్పంచ్ కు పది లక్షలకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. పెండింగ్ బిల్లులు సకాలంలో అందకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న సర్పంచులు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన అప్పులు తీర్చలేక వ్యక్తిగత ఆస్తులు అమ్ముకొని అవస్థలు పడుతున్న మాజీ సర్పంచ్ లను వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.మాజీ సర్పంచులకు ఇందిరమ్మ కమిటీలలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల చివరినాటికి బిల్లులు చెల్లించకపోతే నిరాహార దీక్ష చేయడానికి సైతం వెనుకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోధన్,సాలురా మండలాల మాజీ సర్పంచులు ఉన్నారు.

## అక్రమ సెల్లార్ కబ్జాల వివరాలను సేకరించిన వినియోగదారుల సమితి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూర్ వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో పలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో అక్రమ కబ్జాల వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించినట్లు సమితి సభ్యులు తెలిపారు. నిజామాబాద్ లోని అనేక ప్రయివేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు తమ హాస్పిటల్స్ ను మునిసిపల్ కార్పొరేషన్, ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లలో రోగులకు చికిత్స చేస్తూ రోగులకు తీవ్ర హానికరమైన పరిస్థితులకు కారణమవుతున్న ఫిర్యాదుల మేరకు ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి ఆర్. సత్యనారాయణ, సంబంధిత అధికారుల నుంచి సమాచారహక్కు చట్టం 2005 పరిధిలో "అక్రమ సెల్లార్ కబ్జా" సమాచారాన్ని సేకరించిందన్నారు. నిజామాబాద్ లో అతి పెద్ద హాస్పిటల్స్ ప్రగతి నగర్ లో ఉన్న ప్రుడెంట్ హాస్పిటల్, శ్రీ కృష్ణ న్యూరో హాస్పిటల్స్ సెల్లార్ లలో హాస్పిటల్స్ నోటీసుల కాపీలను కార్పొరేషన్ అధికారులు వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, యాటకర్ల దేవేష లకు నిజామాబాద్ కు సంబంధించిన పూర్తి సమాచారం వివరాలను అందచేశారన్నారు. నిజామాబాద్ లో సుమారు 119 అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు వినియోగదారుల మండలి గుర్తించినట్లు వివరించారు.

## రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ తెలంగాణకు తల్లి వంటి వారు

### డిసిసి అధ్యక్షుడు, కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తల్లి వంటి వారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎన్ ఎస్ యు ఐ నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. రక్తం దానం చేయటం అంటే ఆపదలో ఉన్న వారికి ప్రాణం ఇవ్వడమేనని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని సోనియా గాంధీ గారి లాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించడం చాలా సంతోషమన్నారు. సోనియా గాంధీ తెలంగాణకు తల్లి వంటిద ని, సోనియా గాంధీ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కాంక్షను గుర్తించి తెలంగాణ ప్రజల న్యాయమైన స్వరాష్ట్ర పోరాట పటిమను అవగతం చేసుకొని స్వరాష్ట్రకలను సాకారం చేశారని, అలాంటి తల్లి సోనియాగాంధీకి యావత్ తెలంగాణ రాష్ట్రం ఏడాది కింద జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రుణం తీర్చుకున్నారన్నారు. అదే సోనియా గాంధీ కలలను సహకారం చేస్తూ నేడు అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆయన అన్నారు.

### రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు..

### అధ్యక్షుడు వేణు రాజ్

ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలుగా నిలుస్తామని, చాలామందిలో ముఖ్యంగా యువతలో రక్తదానం పట్ల చాలా అపోహలు ఉన్నాయని, రక్తదానం చేస్తే ఆరోగ్యానికి మంచిది కాదని చాలామంది భావిస్తున్నారని కానీ నిజానికి సంవత్సరానికి రెండు సార్లు రక్తం ఇవ్వడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉండడంతో పాటు దేశంలో అత్యవసర సమయంలో రక్తం కొరతతో బాధపడే వారి ప్రాణాలకు రక్షణగా నిలుస్తామని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానాన్ని ప్రోత్సహించే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఏ ఆశయంతో అయితే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో ఇప్పుడు ఆ లక్ష్యాల దిశగా తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వ సారధ్యంలో అడుగులు వేస్తుందని, గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో అటు కేంద్రం నుంచి నిధులు రాక ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచి కమిషన్లకు, అవినీతి అక్రమాలకు, భూకబ్జాలకు పాల్పడడంతో అభివృద్ధి కుంటుబడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దాదాపు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాన్ని సహకారం చేస్తూ తొలి ఏడాదిలోనే దాదాపు 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను నియమించడంతో పాటు అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెడుతుందని, రైతుల విద్యార్థుల యువత, మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని, రానున్న కాలంలో కూడా సోనియా గాంధీ కలలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, కంటెస్టెంట్ కార్పొరేటర్, సాయిలు, మాజీ పార్లమెంటరీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పంచరెడ్డి చరణ్, జగడం సుమన్, శివ, ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు సాయి కిరణ్, నిఖిల్ రెడ్డి, నరందీప్, శశి, అఖిల్, గంగ ప్రసాద్, రాజు యాదవ్, పోచమగల్లి శివ, శశాంక్, కౌశిక్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా జెండా ఆవిష్కరణకు వినతి పత్రం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా సమీపంలో తిరంగా జెండా ఆవిష్కరణకు సహకరించాలని కోరుతూ సోమవారం ఏక చక్ర సేవ సమితి సభ్యులు మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ కు వినతి పత్రం అందజేశారు.నూట ఒక్క అడుగుల జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గద్దె నిర్మాణ పనులు చేపట్టారు. జనవరి 26వ తేదీన జెండా ఎగుర వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ కు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏక చక్ర సేవాసమితి సభ్యులు అంకు మహేష్, నేపాల్ సింగ్, బొనిగ శ్రీనివాస్, లక్ష్మణ్ రావు పటేల్ ,సంఘం శ్రీను ,రవి గౌడ్, చల్లా శ్రీనివాస్ ,ఆనంద్ ,ఈశ్వర్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/10/2024 6:34 AM Page 3



# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

**కాంగ్రెస్ భవన్లో ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారత రాజకీయ పరిస్థితుల్లో దేశానికి ఉన్నతమైన ఆశయాలను, సంస్కృతిని అందించిన వారిలో సోనియా గాంధీ ముందు వరుసలో ఉంటారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ భవన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 78వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ఉన్నతమైన ఆశయాలను, ఉన్నతమైన సంస్కృతిని అందించిన వ్యక్తులలో సోనియా గాంధీ ముందుంటారని అన్నారు. అదేవిధంగా గెలుపు ఓటములను సమానంగా తీసుకొని అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిరోజు దేశ అభివృద్ధి కోసం, దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సోనియాగాంధీ అని, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలిగా పగ్గాలు చేపట్టి దేశంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పడడానికి సోనియా గాంధీ ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రజలు కృతజ్ఞతా భావంతో ఉండాల్సి వస్తే సోనియా గాంధీకి ఉండాలన్నారు. ఎందుకంటే 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగులు అమరవీరుల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, అందుకు ఆమెకు తెలంగాణ ప్రజల తరపున మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. దేశ ప్రజల కోసం దేశం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి సోనియా గాంధీని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆ భగవంతుని కోరుకుంటూ మరొక్కసారి సోనియాగాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా ఫిషర్ మ్యాన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఈసా, నగర ఎస్సీ అధ్యక్షుడు వినయ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు రేవతి, నగర మైనారిటీ అధ్యక్షుడు ఎజాజ్, జగడం సుమన్, లవంగ ప్రమోద్, సకినాల శివకుమార్, మహిళా కాంగ్రెస్ నాయకులు తంబాకు చంద్రకళ, పోల ఉష, కోనేరు విజయలక్ష్మి, ఆశాబి, గాజుల సుజాత, ఆకుల సుజాత, మలైకా బేగం, విజయ రాణి, అపర్ణ, స్వామి గౌడ్, సంఘం సాయిలు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా మాజీ సర్పంచ్‌ల అరెస్ట్



టైమ్ ఆఫ్ వార్త - మాక్లూర్

ముందస్తుగా తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లు చెల్లించాలని 09-12-2024 నాడు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడుతూ, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పూర్కరించుకొని మాక్లూర్ మండల తాజా మాజీ సర్పంచులను మాక్లూర్ పోలీసులు ముందస్తుగా చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము.అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని చెప్పి, మోసం చేస్తుందన్నారు. గ్రామాలలో ఒక్కొక్క సర్పంచ్ అభివృద్ధి పేరిట 10 లక్షల వరకు పని చేయించారన్నారు. అప్పు సప్పు చేసి, గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే, పిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. మంత్రులకు మా సంఘం నాయకులు విన్నవించిన పట్టించుకోవడంతో, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారని, పోలీసులు మమ్ములను సరికాదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము బిల్లులు చెల్లించాలని, లేనిచో త్వరలోనే వచ్చే ఎన్నికల్లో ప్రజలతో మమేకై ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మామిడిపల్లి మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, వేణు కిషన్ నగర్ తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్,సింగంపల్లి తండా మాజీ సర్పంచ్ గంగాధర్, శ్యామ్ రావు,రఘు,ఉన్నారు.

## మెదక్, మహబూబ్ నగర్ జట్లకు స్టేట్ లెవెల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్

**ద్వితీయ స్థానంలో నిజామాబాద్, తృతీయ స్థానంలో అదిలాబాద్ జట్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీలను మెదక్, మహబూబ్ నగర్ జిల్లా జట్లు కైవసం చేసుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా గత మూడు రోజులుగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 68వ అండర్ 17 బాల బాలికల తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాలలో నుంచి హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాల జట్లు పాల్గొన్నాయి. అయితే బాల బాలికల విభాగంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో బాలుర విభాగంలో వరుస విజయాలతో దూసుకెళ్లిన మెదక్, నిజామాబాద్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. హోరా హోరీగా సాగిన ఈ మ్యాచ్ లో మెదక్ జిల్లా జట్టు విజయం సాధించగా నిజామాబాద్ జిల్లా జట్టుద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. దీంతో మెదక్ జిల్లా బాలుర జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. అదేవిధంగా స్వల్ప తేడాతో ఓడిన నిజామాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంది. అదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా బాలికల విభాగంలో సైతం వరుస విజయాలతో దూసుకెళ్లిన మహబూబ్నగర్, నిజామాబాద్ జిల్లా జట్లు తుది పోరులో తలపడ్డాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మహబూబ్నగర్ జట్టు విజయం సాధించి టోర్నీ ఛాంపియన్షిప్ గా నిలిచింది. తుది పోరులో ఓటమి ఎదుర్కొన్న నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు రన్నర్ అప్ ట్రోఫీని దక్కించుకుంది. అదేవిధంగా అదిలాబాద్ జట్టు తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగమణి, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. గంగ మోహన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ మోహన్ దాస్, టోర్నమెంట్ అబ్జర్వర్లు శ్యాంసుందర్ శర్మ, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్, మేనేజర్లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.





## హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం గంగూలు, రమేష్ లు కోరారు. బోధన్ పట్టణంలోని పి ఆర్ టి యూ భవన్ లో హెచ్ ఆర్ ఎఫ్ 10 వ రాష్ట్ర మహాసభల కర పత్రాలను సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14, 15 తేదీలలో అనంతపురం జిల్లాలో మహా సభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సభలలో కులగణన ఎందుకు అవసరం, బస్తర్ మానవ హక్కుల ఉల్లంఘనలు, ఎన్ ఈ పి 2020 - కషాయికరణ, కార్పొరేటికరణ అనే అంశాలపై సదస్సులో వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. పెద్ద ఎత్తున తరలి వచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అహ్మద్, నాయకులు ధర్మయ్య, మారుతి, అరుణ్ కుమార్,పుట్ట లక్ష్మి, విశ్రాంత ఎంఈవో కందారే శంకర్, హుసాన్ తదితరులున్నారు.

## సర్వ శిక్ష ఉద్యోగులకు దీక్షకు సంఘీభావం తెలిపిన బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సర్వ శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ లో చేపట్టిన ఈ దీక్ష సోమవారంతో 3 వరోజుకు చేరింది. ఈ దీక్షకు నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘీభావం తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పరిష్కరించాల్సిందేనని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ జీవితాలు బాగుపడతాయని, అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి గెలిపించారని అన్నారు. ఫలితంగా అనుకున్న స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రజల సంక్షేమం విషయంలో, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఏది ఏమైనా అప్పటికి సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపెందర్, కోశాధికారి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ అంజయ్య, అంబదాస్ రావు, యూసుఫ్ అలీ, బాబు, రాజన్న, ప్రకాష్, ప్రభు, రజిత, హిమబిందు, రామలత తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని వారు అన్నారు. ఆరోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని తెలిసినప్పటికి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెటట్టుకోవడానికి సోనియా గాంధీ అంతటి త్యాగన్ని చేశారని వారు గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు. అందుకే సోనియా గాంధీ జన్మదినాన్ని తెలంగాణ ప్రజలు ఘనంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరక్టర్ నీరడి సాయన్న,కాంగ్రెస్ పార్టీ విలేజ్ కమిటి అధ్యక్షులు జక్కు చిట్టిబాబు,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిరడి రవికుమార్,దండెం సాయిలు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కుమార్,సుంకరి సుదర్శన్,కోలా విజయ్ చందర్,జక్కు రాజ్ కుమార్, గ్రామ అభివృద్ధికమిటీ కట్టలక్ష్మయ్య, కోశాధికారి, బజనోళ్ళ నవీన్,గోవింద్ రెడ్డి,కట్ట సాయిలు,వాయు కుమార్, బెజ్జంకి కొమురయ్య, తాడేం ప్రదీప్, షేక్ మెహేతబ్, జంగం రాజయ్య, ఒడ్డేటి శ్రీనివాస్, తడెం అనిల్ యూత్ కాంగ్రెస్, కొలఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడు బలి దేవత... నేడు తెలంగాణ తల్లి ఎట్లయింది

**సోనియా గాంధీ పుట్టిన రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు జరపాలన్న ప్రతిపాదనను ఖండిస్తున్నాం**

**అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోనియమ్మ పుట్టిన రోజున ప్రతి సంవత్సరం తెలంగాణ తల్లి ఉత్సవాలు జరపాలన్న ప్రతిపాదనను తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. సందర్భంగా హైదరాబాదులోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతు.. ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బలి దేవత సోనియమ్మ అని నేడు ఇటలీ రాణి సోనియమ్మ మెప్పు కోసం ఆమె పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలుగా జరుపడాన్ని పూర్తిగా వ్యతిరేకస్తున్నాం అని అన్నారు. సోనియా గాంధీ పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలు జరిపితే తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు గోషిస్తాయని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాకపోవడం పై ఉన్న మతలబ్ ఎంటో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ విగ్రహం మార్పులో తెలంగాణ అస్తిత్వం, తెలంగాణకి ప్రతీక అయినా బతుకమ్మ పెట్టకపోవడం తెలంగాణను అవమానించినట్లే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచారంలో ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపైన లేదని, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలను జోకడంలోనే వాళ్ళ సంవత్సర కాలం గడిచిపోయిందని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు ఎగవేయడానికే సర్వే పేరుతో, ఉత్సవాల పేరుతో కాలయాపన చేస్తుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన గ్యారంటీల అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేసారు.

# వేడుకగా "పచ్చబొట్టు" ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించిన డాక్టర్ నంది సిద్ధారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్




నిజామాబాద్ జిల్లాకు చెందిన కవులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, జి నరసింహ స్వామి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, నరాల సుధాకర్ కలిసి రూపొందించిన "పచ్చబొట్టు" కవితా సంకలనాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు, ప్రఖ్యాత కవి డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభలలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన నందిని సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ నిజామాబాద్ జిల్లాలో బలమైన సాహిత్య వాతావరణం ఉందని అభినందించారు. జి. నరసింహ స్వామి కవిత్వంలో గాఢత, పద చిత్రాలు, ఘనపురం దేవేందర్ కవిత్వంలో ఉత్సాహం, ప్రాసంగికత, నరాల సుధాకర్ కవిత్వంలో విలక్షణ ఇతివృత్తం, తిరుమల శ్రీనివాస్ ఆర్య కవిత్వంలో క్లుప్తత లక్షణాలు కాగా డాక్టర్ నాళేశ్వరం శంకరం కవిత్వంలో ఈ అంశాలన్నీ కనిపిస్తాయని విశ్లేషించారు. నిజామాబాద్ కవులు రూపొందించిన పచ్చబొట్టు కవితా సంకలనం స్ఫూర్తిగా తీసుకొని ఇతర జిల్లాలలో కూడా కవితా సంకలనాలు తీసుకురావాలని తెలంగాణ రచయితల సంఘం సభ్యులకు సూచించారు. తెలంగాణలో వస్తున్న చిక్కని చక్కని కవిత్వానికి పచ్చబొట్టు కవితా సంకలనం నిదర్శనం అన్నారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పచ్చబొట్టు కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. జనగామ జిల్లా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు బిల్లా మహేందర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి నేటి నిజం సంపాదకులు బైస దేవిదాస్, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్, తెలంగాణలో చేతుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు ఎం. కవిత, జి. డి. రమేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్‌లో నీటి సమస్య పరిష్కరించాలి

**ఐద్వా ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్లలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఐద్వా జిల్లా కార్యదర్శి బెజగం సుజాత ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. సుమారు 15 రోజులుగా మంచినీటి సమస్య తీవ్రత పెరిగిందని, అపార్ట్మెంట్స్ లో ఉంటున్న వారికి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్లకి మంచినీరు మోయడం వల్ల చాలామంది ఆసుపత్రుల పాలు అయ్యారని తెలిపారు. ఈ సమస్య పై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ సభ్యురాలు శ్రీదేవి, అపార్ట్మెంట్ డెవలప్మెంట్ కమిటీ జనరల్ సెక్రెటరీ పవర్ కృష్ణ, క్యాషియర్ వాసాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి సెక్రటరీలను మినహాయించాలి

## ఎడపల్లి మండల జిపి కార్యదర్శులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుండి తమను మినహాయించి,పంచాయితీ కార్యదర్శుల అపరిష్కృత సమస్యల పరిష్కారించాలని,సర్వేను తాము చేయమని కోరుతూ సోమవారం ఎడపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ఎడపల్లి ఎంపిఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కేవలం జిపిపంచాయతీ కార్యదర్శులచే చేయించడం వలన క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం వుందని, ఈ సర్వే నుండి జిపి కార్యదర్శులను మినహాయించాలన్నారు. సమాచార సేకరణలో భాగంగా ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్, సర్వేలు డిజిటల్ కార్డులు, కులగణన, ఆర్థిక సర్వే, ఎస్ఆర్ఎస్, ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్దిదారుల ఎంపిక వంటి వాటిని గ్రామ కార్యదర్శుల చేత నిర్వాహణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ఇట్టి సర్వేలను తాము నిర్వహించమని వారు పేర్కొన్నారు.తమతో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధం లేని పలురకాల పనులు,సర్వేలు చేయిస్తున్నారని,తమ ద్వారా నాణ్యమైన వివరాలు, సమాచారం అందుతున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏ విధమైన చర్చలకు అవకాశం కల్పించకపోవడం శోచనీయం అని వారు పేర్కొన్నారు. ఈతరుణంలో తమ సమస్యల పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యచరణ ప్రకటన విడుదల చేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.దీంతో పాటు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాలం పూర్తి చేసుకుని గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలం పరిగణిస్తూ జీఓ జారీ చేయాలని కోరారు.క్రీడ కోటాలో ఎంపికైన 98 మంది జేపీఎస్ లనుతొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకుని వారి సర్వీసుని క్రమబద్ధీకరించాలని కోరారు. ఉపాధిహామీ పథకంలో పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షకులుగా ఉంచాలితప్ప,సామాజిక తనిఖీలో బాధ్యులను చేయరాదని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామ పంచాయితీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే నియమించాలని వారు కోరారు.విధి నిర్వాహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్రేషియా చెల్లించి కారుణ్య నియామకాలు చేపట్టాలని, దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మెటర్నిటీ సెలవుల జీతాలు చెల్లించాలని వారు కోరారు.గత మూడు నెలలుగా ఎటువంటి సెలవులు లేకుండా నిర్విరామంగా పనిస్తున్నమని, సెలవు దినాలలో పనిచేయిచవద్దని వారు వినతి పత్రంలో కోరారు.గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారల పాలన ఆరంభం నుంచి గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ద్వారా నిధుల విడుదల లేకపోవుట మూలాన వారికి వచ్చే అరకొర జీతం నుంచి గ్రామపంచాయతీ నిర్వాహణ ఖర్చులు చేస్తున్నామని, అప్పులు చేస్తున్నామని,వారు పేర్కొన్నారు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో తాము గ్రామ పంచాయితీల నిర్వాహణ చేయలేమని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎడపల్లి మండల ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రాష్ట్రంలో రైల్వే పనులు పూర్తి చేయాలి



### కేంద్రమంత్రికి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రైల్వే పనులకు పూర్తి చేయాలనీ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కనెక్టివిటీని పెంపొందించడంలో నిజామాబాద్ - మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వే లైన్ అభివృద్ధి ఒక ముఖ్యమైన మైలురాయని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, చిన్న కోడూరులో ప్రత్యేక రైల్వే స్టేషన్ లేకపోవడం ఈ ప్రశంసనీయమైన ప్రాజెక్ట్లో గుర్తించదగిన గ్యాప్ అని సురేష్ రెడ్డి అన్నారు. చిన్న కోడూరులో రైల్వే స్టేషన్ను ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రయాణికుల అవసరాలు తీర్చడమే కాకుండా ఈ ప్రాంతంలో ఆర్థికాభివృద్ధి, పర్యాటకం మొత్తం అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని మంత్రికి సురేష్ రెడ్డి వివరించారు .

## దాబాల యజమానులకు జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సమయానికి మించి నడుపుతున్న దాబా, హెూటల్స్,బేకరిలా యజమానులకు జైలు శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు న్యాయ మూర్తి శేష సాయి తల్ప తీర్పు వెల్లడించారు. బోధన్ పట్టణంలో చాందిని దాబా, కిసాన్ దాబా, ఆన్సర్ హెూటల్ ,స్ప్రింగ్ బేకరీ నిర్వాహకులు అర్ధ రాత్రి దాటిన తరువాత కూడా హెూటళ్ళు నిర్వహిస్తున్నారు. ఇందు వలన ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పోలీసులు కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.వీరికి న్యాయ మూర్తి రెండు రోజులు జైలు శిక్ష విధించారు.హెూటల్స్,షాప్ ల యజమానులు ప్రతి రోజు రాత్రి 10:30 లోపు మూసివేయాలని పట్టణ సీఐ వెంకటనారాయణ సూచించారు.

## మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి ఏకగ్రీవ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) నిజామాబాద్ జిల్లా సమితి ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ఓమయ్య తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ జిల్లా మహాసభలో ఈ క్రింది కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తోపాటు కార్మికుల సమస్యలపై తీర్మానాలు చేశామన్నారు. ఈ నూతన కార్యవర్గం కమిటీ 35 మంది సభ్యులతో ఎన్నిక జరిగిందన్నారు. ఈ కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా వై. ఓమయ్య, గౌరవ అధ్యక్షురాలుగా బైరి సాయమ్మ, జిల్లా అధ్యక్షురాలుగా స్రవంతి, జిల్లా ఉపాధ్యక్షురాలుగా నాగలక్ష్మి, గంగామణి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోపునూరు చక్రపాణి, జిల్లా కార్యదర్శిగా గంగాధర్, సబిత, ఉమా, జిల్లా కోశాధికారిగా బాల్ రాజు లతోపాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీలో భాగంగా 10000/- రూపాయల వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని, యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీ వరకు మధ్యాహ్న భోజన బిల్లులు, వేతనాలు చెల్లించాలని, కోడిగుడ్లు, నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని తీర్మానాలు చేశారు.

## మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన విపుల్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు విపుల్ గౌడ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను కృతజ్ఞతాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసాల్లో కలిసి ఫ్లవర్ బొకే అందజేసి సన్మానించారు. యువ నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఉన్నత పదవులు అధిరోహిస్తున్న సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన విపుల్ గౌడ్ ను వారు అభినందించారు.

# దైనంధిత జీవితంలో యోగా ఎంతో అవసరం

## యోగరత్న ప్రభాకర్....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రజలు తమ దైనంధిత జీవితంలో యోగా ఎంతో అవసరమని,యోగా అనేది దివ్య ఔషధమని,నిత్య జీవితంలో దిన చర్యగా భావిస్తే అద్భుతమైన ఆరోగ్యం లభిస్తుందని, దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవరచుకోవాలని యోగరత్న ప్రభాకర్ తెలిపారు. ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో నిర్మించిన యోగ భవనంలో యోగసాధకులు, శిక్షకులు సోమవారం యజ్ఞ కార్యక్రమం,గణపతి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా యోగరత్న ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామంలో యోగా భవనం నిర్మించి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అత్యున్నత బహుమతి యోగా అన్నారు.మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా,ధాన్యం అలవాటు చేసుకోవాలని,యోగాతో ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందుతారని ఆయన అన్నారు.గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యం పై దృష్టి పెడుతున్నారని, దీనికి తమ తమ గ్రామాల్లో యోగ భవనాలను నిర్మించుకొంటున్నారని అన్నారు.తమ యోగ శిక్షకులు గ్రామాల్లో



అందుబాటులో ఉంటూ ఉచితంగా యోగాను నేర్పుతున్నారని,ప్రతి ఒక్కరూ యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. ఇదే స్ఫూర్తిగా ప్రతీ గ్రామంలో యోగ భవనాలు స్వచ్ఛందంగా నిర్మించుకొని గ్రామాలను ఆరోగ్య గ్రామాలుగా మార్చాలని అన్నారు.అనంతరం యోగ భవన మరమ్మత్తులకు బీజేపీ సినీయర్ నాయకుడు కందగట్ల రాంచందర్ పదివేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, శిక్షకులు నీల బాలకిషన్, సూర కిరణ్,మల్లెపూల శ్రీనివాస్,రాజారెడ్డి, పిట్ల సాయన్న, ఆంజనేయు లు, శ్రీనివాస్,ఆకులసురేష్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఆశల ఛలో హైదరాబాద్కు అధికారులు ఆటంకం కల్పించవద్దు

### ఆశాల బతుకు పోరాటం కాంగ్రెస్ సర్కార్ తో.. అధికారులతో కాదు

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 10న చేపట్టనున్న ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కు సంబంధిత అధికారులు బెదిరింపులతో గాని ఆటంకపరచడం కానీ చేయవద్దని జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18000/ వేలు అమలు కోసం కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీకై డిసెంబర్ 10న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల ఫిక్స్డ్ వేతనం అమలుకై కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీకై చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో, టీ బి, కంటి వెలుగు డబ్బులు వెంటనే చెల్లించాలని, పారితోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుకన్య, లలిత, శోభ, గంగామణి, రేణుక, బాలమణి, రమ, సంగీత, రేవతి, సాహెరా, రాధా, రేణుక పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని వివిద గ్రామాల బాధిత కుటుంబాలకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎడపల్లి మండలానికి 35మందికి సీఎం రిలీఫ్ చెక్కులు మంజూరు కాగా వాటిని అధికార పార్టీ నాయకులు పలువురికి అందజేశారు.అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొంటే ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేస్తుందని వారు తెలిపారు.



## నేటి నుండి దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అతి పురాతనమైన మానిక్ ప్రభుమఠంలో దత్తత్రేయ జయంతిని పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో దత్త జయంతి ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ మేరకు గ్రామంలోని మానిక్ ప్రభు మఠంలో నేటి నుండి ఈ నెల 15వరకు పలు కార్యక్రమాలు కొనసాగాను న్నాయని తెలిపారు.గత 140సంవత్సరాల క్రితం నిర్మించిన మఠంలో ప్రతి సంవత్సరం పౌర్ణమికి ఒకరోజు ముందు దత్త జయంతి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఇందులో భాగంగా గీతా యజ్ఞం, నామకరణ మహెూత్సవం,ప్రత్యేక పూజలు,పల్లకిసేవ కార్యక్రమాలు కొనసాగాను న్నాయని చివరి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టానున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని తెలిపారు..

## ఎస్ఎఫ్ఎస్ ప్రిన్సిపల్ జోయిస్ థామస్కు కృతజ్ఞత పూర్వక సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్ఎఫ్ఐ స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోయిష్ థామస్ ను నిజామాబాద్ రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. గత మూడు రోజులుగా ఎస్ఎఫ్ఐ స్కూల్లో నిర్వహించిన ఇన్స్పైర్, అండ్ సైన్స్ ఫెయిర్ అవార్డ్స్ కార్యక్రమానికి గాను ఎస్ఎఫ్ఐ స్కూల్ ను కేటాయించడంతో అందుకు కృతజ్ఞత పూర్వకంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించడం అభినందనీయం అన్నారు. సుమారు 400కు పైగా ప్రదర్శనల కోసం తరగతి గదులను కేటాయించడమే కాకుండా భోజన వసతి సౌకర్యాలతో పాటు, అన్ని సౌకర్యాలను కల్పించి సహకారం అందించినందుకు గాను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, సైన్స్ అధికారి గంగా కిషన్, డిసిఈబి సెక్రెటరీ సీతయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో బిర్ఎస్ నేత చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బిర్ఎస్ నేత కాసిం అమ్మ ఫౌండేషన్ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్, వంగూరు రమేష్, ఓర్స్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/10/2024 6:35 AM Page 5



## నేతన్నల సంక్షేమానికి మెరుగైన పథకాలు : మంత్రి తుమ్మల

చేనేత రంగాన్ని రక్షించేందుకు, నేతన్నల సంక్షేమానికి, అభివృద్ధికి మెరుగైన పథకాలు తెస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ అమీర్‌పేట కమ్మ సంఘ భవనంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ నెల 6 నుంచి 9 వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం ఎక్స్‌పో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఎక్స్‌పోలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర, హస్తకళల స్టాళ్లను మంత్రి పరిశీలించారు. నవంబర్ 2023 టెస్కో కు రావాల్సిన బకాయిలు రూ. 428 కోట్ల 14 లక్షల 47వేల 226 ల చెక్కు కార్మికుల సబ్సిడీ బకాయిలు రూ. 37 కోట్ల 49 లక్షల 68 వేల, నూలు డిపో కార్పస్ ఫండ్ రూ. 50 కోట్ల రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేతన్నల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతన్నల బకాయిలు, సబ్సిడీ అందించామని అన్నారు. రైతన్నల మాదిరిగా నేతన్నలకు కూడా నేతన్న బీమా అందిస్తున్నామన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున పద్మశాలీల కోసం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఉత్తర్ నెంబర్ 1 ద్వారా ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, ప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనాలని ప్రభుత్వం ఆదేశించిందని దీని ద్వారా రాష్ట్రంలో చేనేత పవర్ లూమ్ పరిశ్రమల అభివృద్ధితో పాటు నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించబడుతుందని అన్నారు. నూలు డిపోను నడపడానికి రూ.50 కోట్లు కార్పస్ ఫండ్ క్రింద మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు మెరుగైన పథకాలు తెస్తుందన్నారు.ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య, చింతకింది మల్లేశం సంత్ కబీర్ దాస్ అవార్డు గ్రహీత, సిల్వర్ ఫిలిగ్రి కళాకారులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ హ్యాండ్ క్రాఫ్ట్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, హాడ్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, జగన్నాథం మురళి, చేనేత , జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశం,జాయింట్ డైరెక్టర్లు ఎన్ వెంకటేశ్వర్లు, ఇందుమతి దేవి, ఓ ఎస్ డి బాషా, జి ఎమ్ అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి సర్పంచ్‌ల బిల్లులు చెల్లించాలి

**చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గత ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలల్లో చేపట్టిన పనుల బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్ లు అప్పుల పాలు అయినారు గత ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచులు ఎస్ డి ఎఫ్, సి డి ఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్, ద్వారా నూతన గ్రామపంచాయతీ బిల్డింగులు, పల్లె ప్రగతి పేరిట ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్ ఈఎంఐ లు గ్రామపంచాయతీలో పనిచేసే వర్కర్లజీతాలు,స్మశానవాటిక( వైకుంఠధామం ), సి సి రోడ్లు, డ్రైనేజీ, తెలంగాణ క్రీడా ప్రాంగణం,కోతుల ఆహారశాల, కుల సంఘాల భవనాలు, డంపింగ్ యార్డ్ లు, ఇవ్వని పనులు చేశారు. గత ప్రభుత్వం పేపర్ల మీద ప్రొసీడింగు లు ఇచ్చి పనులు చేయించారు ఏదైనా గ్రామపంచాయతీలో పనులు ప్రారంభించక పోతే కలెక్టర్ల ద్వారా నోటీసులు ఇప్పించారు. దీనిని దృష్టిలోపెట్టుకొనిసర్పంచులందరూ గ్రామాల అభివృద్ధి కొరకు తమ దగ్గర ఉన్నటువంటి బంగారాన్ని, సొంత భూములను తాకట్టుపెట్టిపనులుచేయించారు . సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో తాకట్టు పెట్టిన బంగారంనీ, భూములను అమ్ముకున్నారు. కలెక్టర్ ద్వారా నోటీసు ఇప్పిచి మరి పనులు చేపిన ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడం బాధాకరం. దిక్కుతోచని స్థితిలో సర్పంచులు పదవి కాలం ముగిసిన వీడుదల కానీ బిల్లులు సొంత డబ్బులతో పనులు చేయించిన సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం గతంలో 90% మంది సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ కి సంబంధించిన వారు ఉండడం వారికి బిల్లులు ఇవ్వకపోవడం అంటే కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటికేచాలామంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం తొందరగా విడుదల చేయకపోతే మాజీ సర్పంచులకు ఆత్మహత్య శరణమని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

డిసెంబర్ 14,15వ తేదీల్లో అనంతపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కేనపల్లి వీరాస్వామి లు మాట్లాడుతూ "ప్రతి మనిషికీ ఒకే విలువ" అని బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన పిలుపుని మా సంస్థ మూడవ మహాసభలోనే అంతర్లీనం చేసుకుంది. బుద్ధుడి నుండి అంబేద్కర్ వరకు మానవహక్కుల దేశీయ మూలాలు వెతుక్కుంటూ, దేశ విదేశాలలో జరిగే హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నించడం, వాటి గురించి పోరాడడం మానవ హక్కుల ఉద్యమ కర్తవ్యం అన్నారు. ఆ కర్తవ్యాన్ని ఈ మహాసభలలో పునరుద్ఘాటిస్తామన్నారు. ఈ మహా సభల్లో వక్తలు ప్రధానంగా కుల గణన ఎందుకు అవసరం,బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనలు,ఎన్ ఈ పి, 2020: కాషాయికరణ, కార్పొరేటీకరణ అంశాలపై ఎస్.ఎన్. సాహు, సామాజిక విశ్లేషకులు మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ ఓఎస్టి,మాలిని సుబ్రహ్మణ్యం, స్వతంత్ర విలేఖరి,కొప్పర్తి వెంకట రమణమూర్తి, చరిత్ర విశ్రాంత అధ్యాపకులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతామల్ల గురువయ్య, బిఎంఎస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాంద్ర మల్లయ్య యాదవ్, న్యాయవాదులు దరావత్ వీరేష్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

## బడిబయట పిల్లలను గుర్తించిన ఐసీడీఎస్ సిబ్బంది..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రం శివారులో సాటపూర్ గేటు వద్ద రైల్వే పనుల నిమిత్తం వచ్చిన కుటుంబాల్లోని పిల్లలు బడిబయట ఉన్నారనే సమాచారం మేరకు బోధన్ సీడీపీఓ జానకి ఎడపల్లి మండల సూపర్వైజర్ విజయ రాణి,తో పాటు సెక్రటరీ సాయి అంగన్వాడీ టీచర్ శారదా లు సందర్శించారు.ఈసందర్బంగా 3నుండి 5 సంవత్సరాల పిల్లలను స్థానిక దుబ్బాతండా అంగన్వాడీ కేంద్రంలో, బడి ఈడు వయస్సున్న పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లలను పనిలోకి తీసుకెళ్ళారాదని, ప్రతీ ఒక్కరిని చదివించాలని హెచ్చరించారు. ప్రతీ చిన్నారిని బడుల్లోనే చదివించాలని బడిబయటి పిల్లలను బడుల్లోనే చేర్పించాలని బోధన్ సీడీపీఓ జానకీ పేర్కొన్నారు. అనంతరం దుబ్బాతండా అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ దశరథ్, ప్రాథమిక పాఠశాల టీచర్లు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీని శుభ్రపరుచుచున్న పంచాయతీ సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో మురికి కాలవల్లో ఉన్న డ్రైనేజీని మరియు చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి ఆధ్వర్యంలో తొలగించు చున్నారు.

## రేజింతల్ సిద్ధివినాయకుని దర్శించుకున్నా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జహీరాబాద్ నియోజికవర్గం న్యాల్కల్ మండల్ లో గాల రేజింతల్ గ్రామంలో గాల అత్యంత శక్తి వంతమైన సిద్ధివినాయకునికి ఈరోజు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఉమాదేవి దంపతులు కూతురు శివాని షేట్కార్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నా రూ. అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణ హుతితో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



నూతనకల్ మండల కేంద్రంలోయువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ- సుధాకర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలుగా ఉండి,ప్రదానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహ వ్యక్తి, 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ధన్యురాలని, దానికి గుర్తుగా తెలంగాణ ప్రజలు దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ గారి చేసి వారి ఋణం తీర్చుకోవాలని కోరారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, మరాఠి రామస్వామి,బద్దం వేంకట రెడ్డి,మహమూద్, విద్యాసాగర్,లావద్యా శ్రీధర్ , గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, లింగాల రామచంద్రయ్య, బంటు క్రాంతి, మండల కాంగ్రెస్ నాయకులు భూరెడ్డి సంజీవ రెడ్డి, లింగారెడ్డి, చంద్రారెడ్డి, బండపల్లి సాగర్,బంటు బద్రీ, నకెరకంటి వెంకన్న, అనంతుల శ్రీను,ఇమ్మిరెడ్డి లింగారెడ్డి,గాజుల వెంకటయ్య, నకెరకంటి మధు, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్మిరెడ్డి రాజబహుద్దూర్ రెడ్డి, బద్దం ప్రశాంత్,జటంగి గణేష్, కొంగల నరేష్, జలగం గౌతమ్,మరికంటి అశోక్,వీరబాబు,యాకస్వామి, వేల్పుల రఘు, ముడ్ మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అది నేత్రి సోనియాగాంధీ 79వ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,పట్టణప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రం శివారులోని అక్రమంగా నిజామాబాదు నుంచి మహారాష్ట్రకు తరలుతున్న రేషన్ బియ్యం వాహనాన్ని ఆదివారం అర్ధరాత్రి ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు.వివరాలిలా ఉన్నాయి.నిజామాబాద్ వైపు నుంచి ఏపీ 29టి9473 నెంబరుగల డిసిఎం వాహనంలో మహారాష్ట్ర కు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు నిఘా వేసి అక్రమ పిడీఎస్ బియ్యం సుమారు 37 క్వింటాళ్ళ బియ్యం వాహనంను పట్టుకున్నట్లు ఎడపల్లిఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.వాహనం డ్రైవర్ ను అదుపులో తీసుకొని విచారించగా షేక్అబ్బాస్ అనేవ్యక్తి బియ్యన్ని తరలిస్తున్నట్లు తెలిపారు.వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

## ఎడపల్లిలో అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులిశ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ మాట్లాడుతూ.... సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రన్ని బిల్లు పాస్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మన రాష్ట్రానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆమె ఆధ్వర్యంలో చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లయ్యయాదవ్, నారాయణ,లింగం, కామప్ప, మల్కారెడ్డి, సంజీవ్, ఒడ్డెన్న, బొబ్బిలిశ్రీను,రత్నాకర్ రెడ్డి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం..

**చందూర్‌లో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి, ఏ ఐ సి సి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్పార్టీనాయకులు,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ప్యారం అశోక్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు చిరకాల కోరిక తెలంగాణ తల్లి సోనియా గాంధీ గ్రహించితెలంగాణఇచ్చారు.అటువంటి తల్లి జన్మదినాన్ని మండల కేంద్రంలో చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని సోనియమ్మ నిండునూరేళ్లుఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని కోరుతున్నాము మని అన్నారు. లిఈ కార్యక్రమం లో ఏఎంసి వర్ని డైరెక్టర్ షేక్ హైమద్ ,సెక్రెటరీ మండల సంజు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మద్దూరిరాజారెడ్డి, తూర్పు కృష్ణ రెడ్డి,గుర్లమల్లయ్య, వై .సాయిలు, వడ్ల గంగాధర్ మేడిపల్లి రాములు వెంకటేశ్వర్ రావు, జైరాం, కొక్కొండు, పసుపుఅశోక్, నర్సా గౌడ్, లక్ష్మాపూర్ కాజా రాములు , తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-12-2024
6

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసు కుంటామని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కండే శ్రీలత తాను పోలియో వలన పూర్తిగా నడవలేనని, డిగ్రీ పూర్తి చేశానని, తనకు ఎలక్ట్రిక్ వీల్ చైర్ ఇప్పించి, పూజా సామాగ్రి విక్రయించే షాప్ ఏర్పాటు కొరకు రుణ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో దాదాపు 50 కుటుంబాలు 45 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నామని, ఈ ఇండ్లకు సర్వే నిర్వహించి, పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణానికి చెందిన గరిగే సుమన్ మందమర్రి ఊర చెరువు సర్వే పనుల నిర్వహణలో జాప్యం జరుగుతోందని, సర్వే పనులు వేగవంతం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కొట్రంగి చిన్నన్న అలియాస్ శ్రీనివాస్ తనకు దాంపూర్ శివారులో ఉన్న భూమికి సంబంధించి ధరణి రికార్డులలో తప్పుగా నమోదైన తన పేరు మార్చుకొనుటకు అవకాశం కల్పించి, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్ గౌడ్ తాను గతంలో దివ్యాంగ పింఛన్ పొందానని, సదరం శిబిరంలో రెన్యువల్ కొరకు పరీక్షకు హాజరైనప్పటి నుండి పింఛన్ రావడం లేదని, ఈ విషయమై విచారించి, తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ మండలంలోని సింగరేణి ఇందారం ఓపెన్ కాస్ట్ ముంపుకు గురి అయిన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. కాసీపేట మండలానికి చెందిన ఎస్కె కరీం తనకు గ్రామ శివారులో గల భూమి సింగరేణి కేకే ఓసిపి లో తీసుకోవడం జరిగిందని, ఈ భూమిలో ఉన్న 60 మీటర్ల పైప్ లైన్, కెనాలు పరిహారం చెల్లించలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రోటిగూడెం గ్రామానికి చెందిన నీరటి సత్తయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఈభూమిని ఆన్లైన్లో నమోదు చేసి, నూతన ధరణి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన మామిడి పోచమ్మ తాను నిరుపేద వృద్ధురాలను అని, అద్దె ఇంటిలో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జుమ్మిడి లక్ష్మి తనకు ఇందారం శివారులో ఉన్న భూమి జాతీయ రహదారి నిర్మాణంలో పోయిందని, సర్వే సమయంలో తన భూమిలో బావి, బోరు, పైప్ లైన్లు, టేకు చెట్లు ఉన్నాయని, ఇవి నమోదు చేయలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తి కి చెందిన మహమ్మద్ మహబూబ్ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రవీంద్ర నగర్, బూదకలాన్ శివారులో విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని, ఇట్టి భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన కంబగౌని రాజబాబు తనకు గల భూమికి సంబంధించి జారీ చేయబడిన పట్టా పాస్ పుస్తకంలో తన తండ్రి పేరు తప్పుగా నమోదు అయిందని, సవరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు తండ్రి మారుతి ఇటీవల గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సాయిలునివారికుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీటీసీ బన్సి తల్లి కాట్రోత్థంసిబాయిఇటీవలే అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి బన్సి ని వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢసానుభూతితెలిపారు. బోర్లం సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సంగ్రామ్ నాయక్ ఇటీవల రెండు కళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకున్న సంధర్భంగా సంగ్రామ్ తాండా లోని వారి ఇంటికివెళ్లిమాట్లాడారు. పులికుచ్చ తాండా సీనియర్ నాయకులు పీర్సింగ్ సతీమణి మాజీ సర్పంచ్ లకావత్ మంగ్లి బాయి ఇటీవల అనారోగ్యం తో మరణించడంతో పీర్సింగ్నివారికుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ..ఉమ్మడి కోటగిరి మండల సీనియర్ నాయకులు, హంగర్గా ఫారం గ్రామ మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ ఇటీవల ప్రమాదం లో గాయపడి హైదారాబాద్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి ధైర్యంగా ఉండాలని తెలిపారు. కోటగిరి మండలం బస్వాపూర్ సీనియర్ నాయకులు శ్రీధర్ వాళ్ళ మేనమామ వేగుల వీరాజు ఇటీవల మరణించడంతో ఈరోజు దశధిన కర్మకు హాజరై వీరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు .బిర్కూరు మండలం తిమ్మాపూర్వాస్తవ్యులు, కామారెడ్డి జిల్లా మాజీ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు పల్లికొండా సాయిబాబా తల్లి పల్లికొండ పొచవ్వ అనారోగ్యంతో ఇటీవల మరణించడం తో వారి నివాసానికి వెళ్లి పోచవ్వ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిర్కూరు మండలం తిమ్మాపూర్ సీనియర్ నాయకులు దీకొండ మురళీ అనారోగ్యం విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి ధైర్యంగా ఉండాలని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

# ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాన్సువాడ) మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు బాన్స్వాడ కాన్స్టెన్సీ మొత్తం అన్నిమండలాలలో జరుపుకోవడం జరిగింది. బీర్కూర్ మండల్ బరంగేడిగి లో సప్త కార్యక్రమంలో పాల్గొని అక్కడ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలక్రిష్ణ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ , పట్లోల దేవేందర్ రెడ్డి (ఉద్యమపురం బాన్సువాడడివిజన్ ప్రధాన సలహాదారు) ,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మాసాని చంద్రశేఖర్ రెడ్డి , సీనియర్ నాయకులు అంజాద్ ఖాన్ , అక్బర్ , లాయక్ ,దుర్గి మాజీ సర్పంచ్ నారా గౌడ్ ,బోర్లం గ్రామం మాజీ సదర్ దడిగి హైమద్ ,మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు ,సీనియర్ నాయకులు మాజీవార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు , విటల్, పోతరాజు లింగం,డిసిసిబి జిల్లా డైరెక్టర్ దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, దుర్గి సొసైటీ చైర్మన్ ది వీటి శ్రీనివాస్ యాదవ్ ,జడ్పిటిసి కిషోర్ యాదవ్గానికప్రజాప్రతినిధులు,నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పిట్లం క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 2009లో ఇదే నెల ఇదే తేదీన పార్లమెంటులో తెలంగాణ ప్రకటించారన్నారు సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ లేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పోతంగల్ సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్ లో పోతంగల్ మండలం హంగర్గ ఫారం నివాసి మర్రివాడ సూర రెడ్డి కుమారుడు కృష్ణ చైతన్య రెడ్డి రిసెప్షన్ కు హాజరై నూతన వధూ వరులు కృష్ణ చైతన్య రెడ్డి - భాను రెడ్డి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీనిజామాబాద్ డిసిసిబి చైర్మన్ శ్రీపోచారంభాస్కర్ రెడ్డి ,నియోజకవర్గప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, అయిన వెంట ఉన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని సిసిడి ఫంక్షన్ హాల్ లో పోతంగల్ మండలం తిర్మలాపూర్ నివాసి పేకేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు రాఘవ రెడ్డి రిసెప్షన్ కు హాజరై నూతన వధూ వరులు రాఘవరెడ్డి,పావనిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి ,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు, ఉన్నారు.

# నేడే నెమ్లి షిర్డీ సాయిబాబా ఆలయంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాధ్ మండలం నెమ్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయ సన్నిధిలో మంగళవారం 110 మంది దివ్యంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు నందు పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ మాట్లాడుతూ...నెమ్లి గ్రామానికి చెందిన పట్లోల మోహన్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. అయితే తాను పుట్టి పెరిగిన గ్రామం కోసం ప్రజల కోసం తనవంతు గా సేవలు చేయాలని తలంచాడు. గ్రామంలో షిర్డీ సాయిబాబా ఆలయం , ఫంక్షన్ హాల్ తో పాటు ఆసుపత్రిని నిర్మించాడు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేసి తనవంతుసహకారం అందించేందుకుముందుకువచ్చాడన్నారు. కోటి50లక్షలవ్యయంతోకృత్రిమఅవయవాలుతెప్పించావని110మందికిపంపిణీచేయనున్నట్లుతెలిపారు. 55 ట్రై సైకిళ్ళ110 కృత్రిమ అవయవాలు, చేతి కర్రలుపంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మిత్రులు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నందు పటేల్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సోనియమ్మ

## 60 ఏళ్ల ఆకాంక్షను చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్


టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో మండల నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ 60 ఏళ్ల చిలకల స్వప్నం తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవం, తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోనియామ దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు గాని, అదేవిధంగా ఉద్యోగులకు ప్రమోషన్లు గాని,రైతన్నలకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని చేసింది. పేదింటి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. కరెంట్ బిల్లు కట్టలేని పేదలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇచ్చింది. గుడిసెలలో నివసించే పేద ప్రజలకు ఇల్లు కట్టుకోలేని దీనస్థితిలో ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు మరియు తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పెట్ల శంకర్,తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు యాదవ్, గానుగొండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్ర రెడ్డి, అన్నారంమాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూక్, కొమ్ము జనార్ధన్ ,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సంఘం నరసయ్య, పెద్ద బోయిన అజయ్, కటక వెంకన్న, ముత్యాల వెంకన్న, కటకం సూరన్న, మంగళపల్లి నాగరాజు,చర్లపల్లి సాయిలు,నారాయణ దాసు వెంకన్న,వీరబోయిన రాములు, కలకోట్లమల్లేష్, వీరబోయిన గంగరాజు, బొంకూరి రంజిత్, కొండగట్టులో నవీన్, ఎండి అబ్దుల్, కోరుకొప్పుల నరేష్, భూక్య మధు,కటకం ఉప్పలయ్య,దేవారపు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్ ఆదేశానుసారం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని పిట్లం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రెవెన్యూ పరమైన సమస్యలు ఏవి ఉన్నా ప్రజలు ప్రజావాణికి హాజరై ఫిర్యాదు చేసుకుంటే సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపి సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఎలాంటి ఫిర్యాదులు రాలేదు అని తహసిల్దార్ వేణుగోపాల్ పేర్కొన్నారు

# అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి

## మావోయిస్టులకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మావోయిస్టులు అజ్ఞాతం వీడి, జనజీవన స్రవంతిలో కలిసి, ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరు మందమర్రి గృహానికి చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు బబ్బెర రవి స్వగృహానికి వెళ్లి, అతని తల్లి లక్ష్మిని కలిసి, ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, దాదాపు 24 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె కుమారుడు రవిని లొంగిపోయేలా నచ్చజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెకు కొన్ని నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ, మావోయిస్టులు సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవుల్లో ఉంటూ, ప్రాణాలు పోగొట్టుకున్నారే తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే, పునరావాసం కల్పిస్తామని, అనారోగ్యంతో ఉన్నవారికి మెరుగైన చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా చట్ట పరిధిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే ఎందరో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయి, వారు తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని, వారు అక్కడ అడవిలో ఉండి, ఇక్కడ కుటుంబ సభ్యుల పరిస్థితులను ఏమి అర్థం చేసుకోవడం లేదని, ఫలితంగా ఇక్కడి వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మందమరి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-12-2024
7

## కాసీపేట 1గనిపై ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గనిపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయి పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, సోనియాగాంధీ కృషివలనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి, కార్మికులకు కార్మిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిస్తే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గ శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సొగల కన్నయ్య, పిట్టల శివకృష్ణ, రాజకుమార్, రాజేశం, పైడిపల్లి శ్రీకాంత్, రాజకుమార్, అనిల్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయి పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత సోనియాగాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని కోరుకున్నారు. సోనియా గాంధీ హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలంతా ఆమె రుణం తీర్చుకునే అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఓడ్నాల కొమురయ్య, కమల మనోహర్రావు, సీనియర్ నాయకులు మరాటి శంకర్, మనోహర్, పున్నం మల్లేష్ లు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ నాయకుడు సుదర్శన్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ ప్రజలు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను గ్రహించి, పార్టీ పగ్గాలు చేపట్టడం జరిగిందని, 2004లో సోనియాగాంధీ కృషి వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని గుర్తు చేశారు ఆ సమయంలో ఆమె ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. తెలంగాణలో 1400 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలను చూసి, చలించిన ఆమె ఒక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుంది తెలిసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు అని కొనియాడారు. పేద ప్రజల కష్టనష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. సోనియా గాంధీ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, కనకం రాజు, మంకు రమేష్, ఎండి పాషా, సట్ల సంతోష్, ఏటూరి సత్యనారాయణ, జమాల్పూరి నర్సోజి, మహంత్ అర్జున్, ఎండి సుకూర్, వడ్లూరు సునీల్ కుమార్, శనిగారపు సాగర్, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, దుర్గం ప్రభాకర్, నామిని ముత్తయ్య, అందుగుల లక్ష్మణ్, రావుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ జిఎం తో సమావేశమైన గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎల్వి సూర్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, అనంతరం ఆయనతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వనజారెడ్డి, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి రాకేష్ లు పాల్గొన్నారు.




# గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో డిసెంబర్ 15, 16న జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా తనను, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఏఆర్ ఏసిపి సుందర్, రీజియన్ కోఆర్డినేటర్ గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని సూచించారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలన్నారు. హాల్ టిక్కెట్ పై గత 3 నెలల లోపు దిగిన ఫోటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఏ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని, గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని, వెబ్సైట్లో ఉన్న నమూనాలో సంతకం చేసి, ఇన్విజిలేటర్కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్, డిజిటల్ గడియారాలు, బ్లూటూత్ లు లోపలికి అనుమతించబడవన్నారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓఎంఆర్ విధానంతో జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, డిసెంబర్ 16న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3, మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓఎంఆర్ షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి, పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చునన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.


## క్రీడారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా సిఎం కప్-2024 పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. సిఎం కప్ పోటీలలో భాగంగా డిసెంబర్ 7, 8న గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి డిసెంబర్ 10 నుండి డిసెంబర్ 12 వరకు జరుగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను డిసెంబర్ 16 నుండి డిసెంబర్ 21 వరకు జరుగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాజస్వ మండల అధికారులు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, పాఠశాలల క్రీడా కార్యదర్శులు, పిఈటి లు, పిడి లు, సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు.

# కేకే -5 గనిపై ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు






టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిపై ఐఎన్టియుసి నాయకులు సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా కేకే 5 గని పై సైతం సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సోనియా గాంధీ అత్యంత తెగువ చూపించి, తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన వీరవనిత అని, తెలంగాణ తల్లిగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఎన్నో ఉద్యమాలు, ఆత్మబలిదానాలు, ,మరెన్నో పోరాటాల ఫలితం తెలంగాణ రాష్ట్రం అని, కానీ తెలంగాణ రాష్ట్ర కలను నిజం చేసింది మాత్రం సోనియా గాంధీ అని గుర్తు చేశారు. రెండుసార్లు దేశ ప్రధాన మంత్రిగా అయ్యే అవకాశం వచ్చినప్పటికీ ఆ పదవిని తునఃప్రాయంగా వదిలిపెట్టి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికే తన జీవితాన్ని అంకితం చేశారని, తన కుటుంబ సభ్యులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి, తీవ్రవాదుల చేతుల్లో బలైనప్పటికీ, సోనియా గాంధీ బెదరక, తన కుమారుడు రాహుల్ గాంధీ, కూతురు ప్రియాంక గాంధీ లను సైతం ప్రజాసేవకు అంకితం చేసిన వీరమాతా అని కొనియాడారు. సోనియా గాంధీ కృషిని నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త ప్రాజెక్టులు, సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రైవేటీకరణ నుండి కాపాడాలని ప్రధానమంత్రిని కలవడం, ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపేడుతూ, ప్రజల హృదయాలను దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వ కృషిని గుర్తించి, ప్రభుత్వానికి అండదండగా నిలవాలని కోరారు. నేడు ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సోనియా గాంధీ ఆయారారోగ్యలతో కలకాలం ప్రజలకు సేవచేసేలా శక్తిని ప్రసాదించాలని మైసమ్మ తల్లిని వేడుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమాండ్ల రాజేంద్రప్రసాద్, కేంద్ర కమిటీ కార్యదర్శి అలుగుల రవి, మహిళా విభాగం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షురాలు కల్పన, నాయకులు కృష్ణ మోహన్, కలమండ స్వామి, రమేష్ నాయక్,పెద్దపల్లి రాజం, రాజ్ కుమార్,రవి, పి రమేష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎన్ని అడ్డంకులు సృష్టించిన పోరాటాలు ఆగవు




### బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

స్థానిక ఎమ్మెల్యే ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిజెపి చేస్తున్న పోరాటాలు ఆగవని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల వైఫల్యాలపై బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో తలపెట్టిన బైక్ ర్యాలీ కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. రఘునాథ్ నేతృత్వంలో బీజేపీ శ్రేణులు నస్పూర్ కలెక్టర్ కార్యాలయం నూతన ద్వారం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించి, ఓవర్ బ్రిడ్జి మీదుగా శ్రీనివాస్ టాకీస్ రోడ్, ముఖారం చౌరస్తా, అర్చన టెక్స్ చౌరస్తా, మార్కెట్ రోడ్ - బెల్లంపల్లి చౌరస్తా మీదుగా బీజేపీ జిల్లా కార్యక్రమం వరకు బీజేపీ చేపట్టిన బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గత 4 రోజుల క్రితం బైక్ ర్యాలీ అనుమతి కోసం స్థానిక ఏసిపి కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకున్న నేటి వరకు అనుమతి ఇవ్వకుండా, స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు బైక్ ర్యాలీ ని నస్పూర్ కలెక్టర్ కార్యాలయం ద్వారం వద్ద అడ్డుకోవడంతో ఆయన పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు అనేక హామీల ఇచ్చి ఏ ఒక్క హామీల అమలు చేయకుండా నిరుద్యోగ సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల కోసం 2 లక్షల ఉద్యోగాలు, నెలకు 4 వేల నిరుద్యోగ భృతి మరియు 5 లక్షల రూపాయల విద్య భరోసా అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయకుండా నిరుద్యోగ యువతను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈరోజు బీజేపీ యువ మార్చ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత పక్షాన ఇచ్చిన హామీలు అమలు చేయాలని బైక్ ర్యాలీ తలపెట్టితే స్థానిక ఎమ్మెల్యే బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహించకుండా పోటీగా కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ నిర్వహించడం కాంగ్రెస్ పార్టీ మూర[illegible]త్వానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ నీ బలి దేవత అని ఇప్పుడు ఏ విధంగా కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన ఏ మొఖం పెట్టుకొని చేస్తున్నారని ప్రశించారు. తెలంగాణ ఉద్యమం లో 1400 మంది యువకుల బలిదానం సోనియా గాంధీ వల్లనే అయిందని ఆమె జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బిజెపి పార్టీ నిరుద్యోగులకు అండగా ఉంటుందని వారి పక్షాన బీజేపీ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుంది అని తెలిపారు. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు, 4 వేల రూపాయల నిరుద్యోగ భృతి, 5 లక్షల రూపాయల విద్యా భరోసా అందించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజనీష్ జైన్, ఎనగందుల కృష్ణ మూర్తి, బొలిశెట్టి అశ్విన్, గుండా ప్రభాకర్, మాదవరపు వెంకట రమణ రావు, జోగుల శ్రీదేవి, బింగి ప్రవీణ్, సత్రం రమేష్, రెడ్డిమల్ల అశోక్, రాకేష్ రెన్వా, కుర్రే చక్రి, ఈర్ల సదానందం, పొన్నవేణి సదానందం లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-12-2024
8

# రైతుల ఖాతాలలో రూ.16 కోట్లు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 16 కోట్ల 22 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 18 వేల 45 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 2 వేల 373 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 1056 మంది రైతుల ఖాతాలలో 16 కోట్ల 22 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

# ఎకే 47 క్రికెట్ జట్టుకు షూస్ పంపిణీ

**పీపుల్స్ న్యూస్ దినపత్రిక చైర్మన్, ఎండి,శ్రావణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ లో జరగనున్నసింగ్ సూర్మి క్రికెట్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్న ఎ కే 47 క్రికెట్ జట్టుకు పీపుల్స్ న్యూస్ దినపత్రిక చైర్మన్ , ఎండి, కె. శ్రావణ్ కుమార్ ఆయన కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ షూస్ ను పంపిణీ చేశారు. గాజుల రామారామరం లోని. ఎల్లమ్మ బండ కేటీఆర్ లోని ఆటగాళ్లకు స్పోర్ట్స్ షూస్ లేకపోవడంతో విషయం తెలుసుకున్న పీపుల్స్ న్యూస్ దిన పత్రిక చైర్మన్, ఎండి, కె. శ్రావణ్ కుమార్ సోమవారం గాజులరమారం లోని దినపత్రిక కార్యాలయంలో జట్టు సభ్యులైన 12 మందికి షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, ఎండి కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జరగనున్న టోర్నమెంట్లో ఏకే 47 జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఛాంపియన్షిప్ గా నిలవాలని ఆకాంక్షించారు. మున్ముందు క్రీడాకారులకు మరేదైనా సహాయం కావాలంటే తనను సంప్రదించొచ్చు అన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరూ చైర్మన్, ఎండి కే శ్రావణ్ కుమారును శాలువాతో సన్మానించారు. అనంతరం కేటీఆర్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ కరణ్ సింగ్ మాట్లాడుతూ తమ కాలనీలోని జట్టు క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నందుకు షూస్ లేవని తెలుసుకొని 12 మంది సభ్యులకు బూట్లు అందజేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని. శ్రావణ్ కుమార్ ఆకాంక్షించినట్లు తప్పనిసరిగా ఏకే 47 జట్టు అత్యుత్తమంగా ప్రదర్శన చేసి కప్పుతో తిరిగి వచ్చేలా ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు....

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**ఆర్థిక సహాయం అందించిన నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్





యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దూసర్ల సత్యనారాయణ సాగర్ ఈరోజు తెల్లవారుజామున మరణించారు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 5,000 ఆర్థిక సాయం అందించిన ఉప్పల లింగస్వామిఅనంతరం మాట్లాడుతూ దూసర్ల సత్యనారాయణ సాగర్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, చిలుకూరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నారాయణపురం మండలం కార్యదర్శి ఉప్పల నాగరాజు, బల్గూరి శివ, మారగొని శంకర్ గౌడ్, బల్గూరి నవీన్, బద్దుల మురళి యాదవ్, రేవనపల్లి గోపాల్,రేవనపల్లి బిక్షం, బాకారం గణేష్, బాకారం చిన్న శ్రీను, కొండ్రెడ్డి యాదయ్య, పెద్దగోని వెంకటయ్య.,కొలుగూరి దశరథ, గవ్వల నరసింహ, నేర్లకంటి మారయ్య,ఎండి అబ్దుల్,అబ్బనగోని వంశీ యాదవ్,గొల్లూరి గాలయ్య, గొల్లూరి బిక్షం, పాల్గొన్నారు

# రేవంత్ సర్కార్ ది అప్రజాస్వామిక పాలన :పిడిఎస్ఎఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ సర్కారు ఏడాది కాలంగా రాష్ట్రంలో నిర్బంధ పూరిత,అప్రజాస్వామిక పాలన కొనసాగిం చింది. ప్రజా పాలన దినోత్సవాన్ని వ్యతిరేకిస్తూ పిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ లో నల్లటి బెలూన్ లు ఎగరవేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో సాగుతున్నది ప్రజాపాలన కాదని ముమ్మాటికి ఇది ప్రజా వ్యతిరేక (దండయాత్ర) పాలన అని పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీల పేరుతో రైతులను అణచివేస్తూ రైతుల పంట భూములు బలవంతంగా లాక్కుంటున్నారు.మరోవైపు ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్రంలోని ప్రజలను మోసం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా కలుషిత ఆహార ఘటనలకు మరియు కార్పొరేట్ విద్య సంస్థల వీష కోరలకు విద్యార్థులు మరణిస్తుంటే ప్రజాపాలన పేరుతో ఉత్సవాలు జరపడం విడ్డూరం అన్నారు.తెలంగాణలోని సహజ వనరులను, సంపద ను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పచ్చని పల్లెల్లో రక్తపుటేరులు పారిస్తున్నారు.రాష్ట్రంలో ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పిడిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మరికంటి హరీష్, కోట ఆనంద్, కుమార్, లక్ష్మికాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక..

**14 అంశాల తీర్మానాల, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రగతి నగర్, బాచుపల్లి మండలంలోని ఈనెల 07,08న జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది రెండు రోజులు జరిగిన జిల్లా మహాసభలలో 14 అంశాల పైన తీర్మానాలు ఆమోదం పొందడం జరిగింది అనంతరం నూతన కార్యదర్శివర్గం , జిల్లా కమిటీ ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది బాలనగర్ మండల నుండి ఐలాపురం రాజశేఖర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. జిల్లా కార్యదర్శి వర్గం ఏడు మంది, జిల్లా కమిటీ సభ్యులు 18 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికను బాధ్యతగా తీసుకొని ,మరింత బాధ్యత పెరిగింది అని భావిస్తూ ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 14 అంశాలు ఆమోదం పొందిన తీర్మానాలపై పోరాటాల నిర్వహిస్తామని అన్నారు.శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, కెమికల్ నాళాలను అండర్ డ్రైనేజీ నాళాలుగా ఏర్పాటు చేయాలని జిల్లా మహాసభలలో తీర్మానాలు చేయడం జరిగింది. ఈ తీర్మానాల పై సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు...

# ఆయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏపూరి మహేష్ స్వామి -పూజ దంపతులు ఈరోజు శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి విచ్చేసి ఆ యొక్క అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు ఈయొక్క కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల యువజన కార్యదర్శి కొండా నవీన్ గౌడ్ అయ్యప్ప స్వామి గురు స్వాములు మరియు స్వాములు ఉప్పల రవి గ్రామస్తులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు , మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి , మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి గారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకొమ్మలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు తీసుకెళ్లాలని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్ ,బండి రాజు, పబ్బు శేఖర్ ,ఎండి గౌస్ ఖాన్, జాల మణికంఠ యాదవ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిలు కంచర కుంట్ల రామ్ రెడ్డి, చింతల రాజు చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్, చౌట లింగస్వామి గౌడ్ ,గట్టు సాయి సుందర్ ముదిరాజ్ ,నెల గణేష్ ప్రధాన కార్యదర్శులు ఆవుల రాజు, మోటి మహేందర్, వర్కాల రాము కార్యదర్శులు పబ్బతి వెంకటేశం గౌడ్, ఆలే మురళి ,చింతల శివ గారికి సన్మాన కార్యక్రమం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు మల్లయ్య గౌడ్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, షాది ఖానా చైర్మన్ కరీం ,బత్తుల విప్లవ్, దేప రాజు, బత్తుల శ్రీహరి, చింతల సాయిలు, ఊదరి నరసింహ, బక్క శ్రీనాథ్, చిట్టెంపల్లి శ్రీనివాస్ ,కేతరాజు అచ్చయ్య ,రావుల స్వామి, పందుల రాజేష్, కొండూరు ధర్మేందర్ గౌడ్, సామకూర యాదయ్య, ఎర్రగోని లింగస్వామి, బండి మీద వెంకటేష్, పుల్లన గారి అశ్విన్ కుమార్, తూర్పునూరు లింగస్వామి, పల్స రాజేష్ గౌడ్, ఊడుగు శివ, రఫీ, మాధగోని శేఖర్, ఢిల్లీ శేఖర్ రెడ్డి ,ఆంబోతు శ్రీనివాస్ నాయక్, కొంతం బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి, బద్రి లింగయ్య, కోడం రాములు, ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్, దాకోజు సతీష్, ఐత రాజు శ్రీకాంత్, బోయ నవీన్, ఎర్ర శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అక్రమ అరెస్టులకు నిరసన తెలుపుతున్న నారాయణపురం మండల సర్పంచులు

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు నిరసన తెలుపుతున్న నారాయణపూర్ మండల సర్పంచులుఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న గాని తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు మండల పరిషత్తులకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకు పోలీసులతో నారాయణపూర్ మండలంలోని సర్పంచులను తెల్లవారుజామున 5:00 గంటలకి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది వారికి మద్దతుగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ సర్పంచ్ల అందరితో కలిసి పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపడం జరిగింది సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులను ఆపకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని సర్పంచులందరూ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గుజ్జ సర్పంచ్ మైల యాదవ రెడ్డి సర్వేల్ సర్పంచ్ కట్టెల బిక్షపతి వావిళ్ళపల్లి సర్పంచ్ జక్కర్తి పాపయ్య వెంకం బావి తండా సర్పంచ్ పాండురంగ నాయక్ గుడిమల్కాపురం సర్పంచ్ మన్నే చిత్రసేనారెడ్డి కొత్తగూడెం సర్పంచ్ దోనూరు శేఖర్ రెడ్డి నారాయణపూర్ బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల సత్తయ్య గార్లు పాల్గొన్నారు

# ఏపూరి మహేష్ ఇంట్లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**సోమన బోయిన ఐలయ్య గురుస్వామి ఆధ్వర్యంలో**

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఏపూరి మహేష్, ధర్మపత్రి పూజ,కుమారుడు బన్నీ, కూతురు ప్రణతి, అక్షర, వారి స్వగృహంలో నిర్వహించినటువంటి అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఉప్పల లింగస్వామి, మరియు అయ్యప్ప స్వాములు సోమన బోయిన ఐలయ్య, బాలగోని బాలరాజు, చిలువేరు యాదయ్య,దూసరి వెంకటేష్ గౌడ్, రాచకొండ లింగస్వామి, పున్న సాయి, గవ్వల జంగయ్య, చిలువేరు సాయిబాబా, పందుల కార్తీక్, చిలువేరు జంగయ్య, బాలగోని బాలరాజు,చిలివేరు యాదయ్య,బొమ్మగొని రఘు,జనగాం శ్రీను, కర్నాటి నరసింహ, బొల్లపల్లి వెంకటేష్, గజం శ్రవణ్, కర్నాటి శంకర్, చెన్నయ్య, ఏల మహేశ్వరం, పొట్టబత్తిని అంబదాస్, గోలి వెంకటేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు..

**టిపిసిసి కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కె పి హెచ్ బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిధిగ కాలనీ కాంగ్రెస్ ఫౌండర్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం రాజు, అందె శ్రీరామ్మూర్తి, టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ, రామారావు, నళినికాంత్, రాజేష్ గౌడ్, పి అర్ నాయుడు, సాయి,మణికంఠ,వెంకటేశ్వర్లు, జీవన్,రైన్ ట్రీ పార్క్ కృష్ణ, రాజేంద్ర తదితరులు పాల్గున్నారు. సోనియా గాంధీ త్యాగశిలి, దిరవనీత అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి అని కొనియాడారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు..



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-12-2024


## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ఇంచార్జి బండి రమేష్, జీవీఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ , అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా , నిర్వహించారు నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్, మూసాపేట, బోయిన్పల్లి డివిజన్ల లో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కేక్స్ ను మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాల్వ సుజాత, మైనంపల్లి హన్మంతరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు మూసాపేట్ లో నాయకులు సునీల్ యాదవ్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పెన్నులను రమేష్ చేతుల మీదుగా పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన వ్యక్తిగా సోనియా గాంధీ ప్రజల నిరాజనాలు అందుకుంటున్నారన్నారు. తెలంగాణ చరిత్రలో సోనియా కి ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరిసతీష్ రెడ్డి, యాదగిరి, డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పాదయాత్ర చేసిన కార్మిక లీడర్ మామిళ్ళ ఆనంద్

**ఖైరతాబాద్ పిజెఆర్ సర్కిల్ నుంచి బిహెచ్ఎల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఖైరతాబాద్ పిజెఆర్ సర్కిల్ నుంచి, బిహెచ్ఎల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర చేసిన మామిళ్ళ ఆనంద్, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే దేశంలోనే అతిపెద్ద పార్టీ అలాంటి పార్టీని రథసారధిగా సోనియా గాంధీ ఇప్పటికీ కొనసాగిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రానికి కూడా తెలంగాణ ఇచ్చి తెలంగాణ తల్లి అని పిలవబడిన సోనియాగాంధీ మళ్లీ తెలంగాణకు పూర్వవైభవం కాంగ్రెస్ పార్టీతోనే తీరుతుందని తెలియజేశారు, నేను ఈ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నాను కాంగ్రెస్ సిద్ధాంతలకు ఎప్పుడు కట్టుబడి ఉండి కాంగ్రెస్ చేసే అభివృద్ధికై నేను భాగమవుతానని తెలియజేశారు, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నేను చేస్తున్న ఈ పాదయాత్రకు నాకు సహకరించిన మిత్రులకు పార్టీ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపిన మామిళ్ళ ఆనంద్.

# తెలంగాణా ప్రజల ఆకాంక్షలను తీర్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ

- ఆరు పదుల అలుపెరుగని పోరాటాన్ని గుర్తించిన ధీరవైత సోనియమ్మ.
- యాదాద్రి జిల్లాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- పేదలకు పళ్ళ పంపిణీ... పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానం
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఆరు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర ప్రజల భావోద్వేగాలతో కూడిన ఆకాంక్షలను, అలుపెరుగని ఉద్యమాలను, ఎన్నో రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొని 2009లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేస్తూ దేశ పార్లమెంట్లో ప్రకటించిన ధీర వనిత సోనియమ్మ అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ అన్నారు. యాదద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు, దేశ రాజకీయాలను ఒంటిచేత్తో నిర్వహించిన ఐరన్ లేడీ శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అట్టహాసంగా సోనియమ్మ కేకును కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, 35 వార్డు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీవాణి రవికుమార్ చేతుల మీదుగా కట్ చేసి. పేదలకు పళ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల భావాలను ఏకం చేస్తూ ప్రజల పోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తి శ్రీమతి సోనియమ్మ అని కొనియాడారు. అంతేగాక భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక తెలంగాణ ప్రజల సాంప్రదాయాలను, సకల జనుల అభిప్రాయాలను గౌరవించిన మహానుభావురాలు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా శ్రీమతి సోనియమ్మ నిలిచిపోనున్నారని తంగళ్ళపల్లి రవికుమార్ వివరించారు. మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరి పోసిన భువనగిరి, విప్లవాల గడ్డ శ్రీమతి సోనియమ్మ త్యాగాలకు మరువదని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాటి తెలంగాణ సాయుధ పోరాటాలకు కేంద్ర బిందువైన భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించి ఆలపించడంతో పాటు అచ్చం తెలంగాణ సంస్కృతికి ప్రతిబించే విధంగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించడం చారిత్రాత్మకమని తంగళ్ళపల్లి రవికుమార్ కొనియాడారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో చేయని అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయంలో చేసి చూపెట్టడంగర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు సోమయ్య,టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఏనుగు ధర్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగాకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ నాజిమా సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త బాల్ రాజ్, సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలిమినేటి కుమార్, చాంద్ భాయ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడేల్లి రమేష్, హరి యాదవ్, మొహమ్మద్ సలీం, హమాలీ సంఘం నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మహిళా కార్మికురాలు తదితరులు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పనులపై ఎంపీకి వినతిపత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి పనులను ప్రారంభించి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నల్లకుంట చెరువు నుండి యాదవుల ఆరాధ్య దైవమైన చౌడమ్మ గుడి వరకు బీటీ రోడ్డు నిర్మాణం, జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి పర్సాయపల్లి స్టేజ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం,జాజిరెడ్డిగూడెం నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం,జాజిరెడ్డిగూడెం లో డ్రైనేజీ నిర్మాణం,దర్గా వరకు రోడ్డు నిర్మాణం చేయాలని తెలియజేశామన్నారు. త్వరలో మండలంలోని గ్రామాల అభివృద్ధికి నిలిచిపోయిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలకుండా చూస్తామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోర పాక సత్యం,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్,సేవాదళ్ బొర్ర గిరిబాబు,మండల నాయకులు బౌరోజు ఉపేందర్,బొల్లం సైదులు, మామిడి రాజ్ కుమార్,మామిడి రాజు,శ్రీకాంత్ ఉన్నారు.

## 6 గ్యారెంటీలు 66 అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతు పండుగలు రైతులే చేసుకోవాలి.. రాజకీయ పార్టీలు కాదు..**

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:




కాంగ్రెస్ యాడాది పాలన 6 గ్యారెంటీలు 66 అబద్ధాలతో రాష్ట్రంలో పరిపాలిస్తుందని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం బిజెపి బైక్ ర్యాలీనీ సాయి బాబా ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు నిర్వహించి, అనంతరం కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారెంటీలని ప్రజలకు ఆశ చూపి 66 అబద్ధాలతో రాష్ట్ర పరిపాలన నెట్టుకొస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలకే పరిమితమైందని వాటిని అమలు చేయడం లేదని ఎద్దేవ చేశారు. ప్రతి పథకాన్ని వాయిదా వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను వాడుకుంటుందని గుర్తు చేశారు. ప్రజాపాలన సంవత్సరం గడిచిందని సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు అమలుచేసి పూర్తిగా అందించారో తెలపాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రాష్ట్రంలో విఫలం అయిందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలలో బిజెపికే ఓటు వేస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. రైతు పండుగలు రైతులే చేసుకోవాలని రాజకీయ పార్టీలు కాదని హితవు పలికారు. తాము ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఏటా కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొట్టిముక్కల రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, బుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, పరకాల మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు గురుజాల శ్రీరామ్ రెడ్డి, పగడాల రాజ్ కుమార్, కంది క్రాంతి, రాజు వీర్, పరకాల నియోజకవర్గ మండల అధ్యక్షులు పరకాల ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, పరకాల ఉపాధ్యక్షులు మిరుదొడ్డి నరేష్, చందుపట్ల రాజేందర్ రెడ్డి, దగ్గు విజేందర్ రావు, బాసాని సోమరాజు, సీనియర్ నాయకులు దంచరాల సత్యం, భాస్కరాచారి, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలియజేసిన టిఎస్ యుటిఎఫ్

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం



సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మద్దతుగా టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జ్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు,నాయకులు వర్ధిల్లి కృష్ణయ్య,ఈపూరి ఉపేందర్,జటంగి నాగయ్య,మహిళా నాయకులు ఎ. రేణుక,సిహెచ్ రేణుక,అదేవిధంగా సమగ్ర శిక్షా మండల కమిటీ అధ్యక్షురాలు నాగరాణి,కార్యదర్శి చంద్రకళ సభ్యులు లలిత,కవిత,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ

## మొగుళ్ళపల్లిలో ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- ఏనాడు ఏ ఒక్క పదవిని ఆశించిన వ్యక్తి కాదు
- తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ
- గడీల పాలనను తెలంగాణ ప్రజలు అంతమొందించారు
- సబ్బండ వర్గాలు స్వేచ్ఛగా..సమానత్వంగా.. రాజకీయంగా..ఆర్థికంగా ఎదగాలన్నదే సోనియమ్మ కోరిక
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి

టైమ్స్ఆఫ్ వార్త-మొగుళ్లపల్లి:



సబ్బండ వర్గాల ప్రజలు స్వేచ్ఛగా..సమానత్వంగా.. రాజకీయంగా..ఆర్థికంగా ఎదగాలన్నదే సోనియమ్మ కోరికని, అందుకొరకే పార్లమెంటు తలుపులుమూసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అయితే, పది సంవత్సరాలు దుర్మార్గపు, నియంతృత్వ, కుటుంబ పాలన చేసిన పార్టీ బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించి..కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రభుత్వాన్ని అందించారని కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. సోమవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండులో ఆకుతోట కుమారస్వామితో సహా పలువురు నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆకుతోట కుమారస్వామి మాట్లాడుతూ తన సొంత పార్టీ వాళ్లు కాదన్నా కూడా ధైర్యంగా ముందుకు వచ్చి, పార్లమెంటు తలుపులు మూసి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, కుటుంబ పాలనతో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి, దుర్మార్గపు నియంత పాలన చేశారన్నారు. దుర్మార్గపు పాలనకు విసిగివేసారిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. సబ్బండ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఎదగాలనే ఉద్దేశం గల సోనియాగాంధీ ప్రోద్బలంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన అద్భుతంగా కొనసాగుతుందని, ఇచ్చిన గ్యారెంటీలన్నీ అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆకుతోట కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, మొగుళ్ళపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, పోతుగల్లు మాజీ ఉపసర్పంచ్ ఆరెల్లి వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-12-2024


## రాష్ట్ర రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ కార్యదర్శిగా వర్రె బిక్షం



**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**

తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన వర్రె బిక్షం ఎన్నిక కావడం పట్ల ఫణిగిరి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సామాన్య మధ్యతరగతి కుటుంబంలో రెవిన్యూ శాఖలో ఉద్యోగం సాధించి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా మన్నలను పొందిన వర్రె బిక్షం గ్రామంలో ఒక ఆదర్శవంతమైన వ్యక్తి అని ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి గూడ నాగరాజ్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎదగడం అభినందనీయమన్నారు.

# సమాచార హక్కు చట్టం

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

**టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు



వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియరెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను భువనగిరి సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఏరియా హాస్పిటల్‌లో టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణి నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కాంగ్రెసు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిపిట్టల బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సప్పిడి శిరీష ఉమారాణి , కార్యదర్శి గ్రంథాలయ చైర్మన్ అవేజ్ ఛిస్ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ ఆదినారాయణ, సీనియర్ నాయకులు డి.రాములు, కే సోమయ్య , ఎమ్ డి అబేద్ అలీ టౌన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ప్రభాకర్ , రాగూర్ ప్రకాష్ మార్కెట్ డైరెక్టర్ తాడూరు నరసింహ, పడగల ప్రదీప్, ఎండి సల్లావుద్దీన్ వెంకటరమణ, ఎస్సీ సెల్ శంకర్ 29వ వార్డు నాయకులు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన దేవత సోనియా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. సోనియా గాంధీ గారి 78వ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ హాఫీజ్, నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య,ఎస్టీ సెల్ మండల చైర్మన్ ప్రేమ ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుపాటి మల్లయ్యా, కోక్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్,మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, గుగులోతు భాస్కర్, సేవాదళ్ అధ్యక్షులు దండుగుల యాదగిరి, మున్సిపల్ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్ కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, కందుకూరి విష్ణు, సేవలాల్ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ఎర్ర నరేష్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పందిరి శ్రీనివాస్, బేతు సోమయ్య, మాసంపల్లి మోహన్, కార్పోతుల బాబు, కంబాల రాకేష్ ,రషీద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

రాష్ట్రంలో ఈ నెల 15,16 తేదీలలో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఈ పరీక్షల హాల్ టికెట్లను టిజిపిఎస్సి అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ వెల్లడించింది. రాష్ట్రంలో 33 జిల్లాల్లో 1368 కేంద్రాలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించేందుకు టిజిపిఎస్సి ఏర్పాట్లు చేస్తోంది. ఈ పరీక్షలకు మొత్తం నాలుగు పేపర్లు రాయాల్సి ఉండగా.. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -3, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 4 పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తారు.. ఆ తర్వాత అభ్యర్థులు పరీక్షా కంద్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు. అభ్యర్థులు టిజిపిఎస్సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కాపీని, అన్ని పేపర్ల ప్రశ్నాపత్రాలను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది. అవసరమైనప్పుడు హాల్‌టికెట్, ప్రశ్నపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. తర్వాత ఎలాంటి డూప్లికెట్ హాల్‌టికెట్ జారీ చేయమని కమిషన్ స్పష్టం చేసింది. హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సమయంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే పనిదినాలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 040 23542185 లేదా 040 23542187 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని లేదా ఈమెయిల్ చేయాలి.5.51 లక్షల దరఖాస్తులు రాష్ట్రంలో గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# ఢిల్లీలో కుస్తీ.. తెలంగాణలో దోస్తీ..

(మొదటి పేజీ తరువాయి)..


మాత్రం ప్రాజెక్టులను, తెలంగాణ వనరులను అదానీకి దోచిపెట్టే కుట్ర చేస్తోందని విమర్శించారు. బలవంతంగా భూములు గుంజుకుంటే బాధితుల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల మొదటిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రోడ్డు మీద నిలబెట్టారని, ఇది దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకతోపాటు 100 మంది ఎంపీలు అదానీ, ప్రధాని మోడీ బొమ్మ వేసుకుని పార్లమెంటు లోపలికి వెళ్లొచ్చుగానీ, తెలంగాణ అసెంబ్లీ లోపలికి మేము వెళ్లొద్దని అడ్డుకుంటున్నారని విమర్శించారు. పార్లమెంటులో ఒక నీతి, శాసనసభలో మరో నీతి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్టమెంటు ప్రోసీజర్స్ దేశమంతా ఒకేవిధంగా ఉండాలన్నారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీలా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి వైఖరిని ఎండగట్టేందుకే నిరసన తెలుపుతామన్నారు. తమకు సమాధానం చెప్పే దమ్ములేని దద్దమ్మలు పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ దీక్ష చేయకబోయి ఉంటే, డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన రాకపోయి ఉంటే తెలంగాణ శాసనసభ, శాసనమండలి ఉండేదా? అని ప్రశ్నించారు. అదానీతో రేవంత్‌రెడ్డికి ఉన్న అక్రమ సంబంధాన్ని బయట పెడతామన్నారు. శాసనసభ హక్కులను కాలరాస్తూ అసెంబ్లీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకున్న తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఆదేశాలతో పని లేకుండా ప్రభుత్వంలోని వ్యక్తులు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనంతరం ప్రభుత్వ నిరంకుశత్వం, తెలంగాణ అస్థిత్వంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా తెలంగాణ భవన్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అదానీతో వ్యాపార లాభాలతో పాటు అనేక రకాల కార్యక్రమాలు చేసినా కాంగ్రెస్ అధిష్టానం మౌనం వహించిందని, అందుకు కారణం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పంపిస్తున్న డబ్బు సంచులే అని ఆరోపించారు. ఇప్పటికైనా హిపోక్రసీని రేవంత్‌రెడ్డి అదానీతో చేస్తున్న వ్యాపారాలపై ఆ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ప్రజల నోట్లో



మట్టిగొట్టేందుకు రామన్నపేటలో వేల ఎకరాలను అదానీకి ధారాదత్తం చేసేందుకు స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ విధానాలు, అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గ, అరాచక పాలన సాగుతోందని, ప్రజలు, ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు యత్నిస్తున్నారని అన్నారు. సభలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేయాలని ఎవరైనా ఉద్యమాలు చేశారా అని ప్రశ్నించారు. కొత్తగా రూపొందించిన విగ్రహంలో బతుకమ్మను తొలగించి, చెయ్యి గుర్తు పెట్టడమంటే తెలంగాణ మహిళలను కించప రచడమేనని, రాష్ట్ర ప్రజలకు ఇది అవమాన కరమని అన్నారు. కేసీఆర్‌పై కుట్రతోనే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖల్ని మార్చారని అన్నారు.

## అమ్మ రూపమే..

(మొదటి పేజీ తరువాయి)..



ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, అమరవీరుల స్తూపం రూపశిల్పి ఎక్కా యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, పాశం యాదగిరి, బండి యాదగిరి, గూడ అంజయ్య, గద్దర్, జయరాజ్ కుటుంబాలకు కోటి రూపాయల నగదు, ఫోర్త్‌సిటీలో 300 గజాల స్థలాన్ని బహుమానంగా ఇస్తున్నామని ప్రకటించారు. అమరుల త్యాగాలను మరువబోమని స్పష్టంచేశారు. అంతకుముందు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాలను వివరించారు. స్వరాష్ట్రం సిద్ధించినా గడచిన పదేండ్లలో ఆ ఆకాంక్షలు నెరవేరలేదనీ, తామిప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అన్ని విధాలా గాడిన పెడుతున్నామని చెప్పారు. అనంతరం నిర్వహించిన డ్రోన్ల షో ఆహూతులను ఆకర్షించింది. ఆకాశంలో డ్రోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను రూపొందించారు. బాణాసంచా వెలుగులు ఆహూతులను అబ్బురపరిచాయి. సచివాలయంతో పాటు ట్యాంక్‌బండ్ చుట్టుపక్కల పండుగ వాతావరణం ఏర్పడింది. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రత్యేక గీతాన్ని రూపొందించారు.

## చెన్నమనేని జర్మనీ పౌరుడే

### తప్పుడు పత్రాలతో కోర్టును తప్పుదోవ పట్టించారు

### వేములవాడ మాజీ ఎంఎల్ఎ రమేష్‌పై హైకోర్టు ఆగ్రహం

### రూ.30లక్షల జరిమానా

బిఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎంఎల్ఎ చెన్నమనేని రమేష్‌కు ఎట్టకేలకు షాక్ తగిలింది. పౌరసత్వం కేసులో చెన్నమనేని దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడేనని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆ దేశ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని స్పష్టం చేసింది. కోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్మనీ పౌరసత్వంతోనే ఆయన అక్కడికి వెళ్లారని పేర్కొంది. అంతేగాక, చెన్నమనేని రమేష్‌కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. దీనిలో రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఎ ఆది శ్రీనివాస్‌కు ఇవ్వాలని, రూ. 5 లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. చెన్నమనేని రమేష్ కు జర్మనీ పౌరసత్వం ఉన్నప్పటికీ తప్పుడు పత్రాలతో భారత పౌరసత్వం పొందారని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ గతంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లోనే విచారణ జరిపిన కేంద్ర ప్రభుత్వం.. 2017లో రమేష్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా మరోసారి పరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పునర్ పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయం సరైనదేనంటూ రమేష్ పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్లు మరోసారి స్పష్టం చేసిం ది. దీంతో చెన్నమనేని రమేష్ మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. చెన్నమనేని రమేష్ జర్మనీ ప్రయాణ వివరా లు ఇవ్వాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం సంబంధిత రికార్డులను హైకోర్టుకు అందజేసింది. అయితే, జర్మ నీ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు హైకోర్టులో చెన్నమనేని రమేష్ మెమో దాఖలు చేశారు. దీంతో చాలా ఏళ్లుగా రమేష్ పౌరసత్వానికి సంబం ధించి విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే, తాజాగా, సోమవారం ఈ కేసుకు సంబంధించి విచారణ పూర్తవడంతో చెన్నమనేని రమేష్ దాఖ లు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడేనని తేల్చి చెప్పిన హైకోర్టు అతనికి రూ. 30 లక్షల జరిమానాను విధించింది. హైకోర్టు తీర్పును ఆది శ్రీనివాస్ స్వాగతించారు. తన 15 ఏళ్ల న్యాయ పోరాటం ఇన్నేళ్లకు విజయం సాధించిందన్నారు. కాగా, 2014లో బిఆర్ఎస్ పార్టీ తరఫున వేములవాడ నియోజకవర్గం నుంచి చెన్నమనేని రమేష్ బాబు అసెంబ్లీకి పోటీ చేయగా కాంగ్రెస్ నుంచి ఆది శ్రీనివాస్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ పై 5 వేల ఓట్ల మెజారిటీతో చెన్నమనేని రమేష్ బాబు గెలుపొందారు. దీనిపై ఆది శ్రీనివాస్ కోర్టుకెక్కారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066